జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :228 పేజీలు 8 వెల : 5 ఆదివారం 04 మే 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా!.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



2లో..

## మద్దతు ధరలు లేక రోడ్డెక్కుతున్న అన్నదాతలు

రైతుల ఆందోళనలను పట్టించుకోని చంద్రబాబు

ఎక్స్ వేదికగా వైఎస్ జగన్ విమర్శలు

**పెట్టిన పెట్టు-బడులూ రాక రైతులు అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారు.. మీరు, మీ మంత్రులు, అధికార యంత్రాంగం కనీసం వారివైపు కన్నెత్తి కూడా చూడకపోవడం ధర్మమేనా?**



2లో..

## రేషన్‌కార్డుదారులకు శుభవార్త

కెవైసీ గడువు జూన్ 30 వరకు పొడిగింపు



## బుగ్గమఠం భూముల సర్వే

2లో..

# రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి



అమరావతి: కూటమి పాలనలో రైతుల నుంచి పంటలను ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసి.. 24 గంటల్లో చెల్లింపులు చేస్తోందని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పండించిన పంటకు మార్కెట్‌లో ధర తక్కువ ఉన్నా.. ఎక్కువకు కొనుగోలు చేస్తున్నామన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మినుములకు మార్కెట్ ధర రూ.6,300 ఉండగా.. రూ. 7,400 చొప్పున 18.02 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని అన్నారు.కందుల ధర రూ.6,500కు పడిపోయినా.. రూ.7,550 చొప్పున 55 వేల మెట్రిక్ టన్నులు కొన్నామన్నారు. సీసీఐ ద్వారా రూ.1400 కోట్ల విలువైన పత్తిని కొనుగోలు చేసి ఆ రైతులను ఆదుకున్నామని చెప్పారు. పొగాకు బోర్డుతో సంప్రదించి.. 20 కి.మీ మేర రవాణా ఖర్చులు భరించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రూ.3 వేల కోట్ల ధర స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో చెప్పిన వైకాపా... గతంలో కేవలం రూ.1,525 కోట్లే ఖర్చు చేసిందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తోందని స్పష్టం చేశారు. జగన్ ఒకసారి ప్యాలెస్ నుంచి బయటికి వచ్చి నిజానిజాలు తెలుసుకోవాలని హితవు పలికారు.

**కూటమి పాలనలో రైతుల నుంచి పంటలను ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసి.. 24 గంటల్లో చెల్లింపులు చేస్తోందని ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.**



2లో..

## అమరావతి పునర్నిర్మాణం ఓ పెద్ద మైలురాయి

రాజధాని రావడం వైకాపాకు ఇష్టం లేదు

ఇప్పటికైన ప్రజలకు క్షమాపణ చెబితే మేలు

మీడియా సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి

రాజధాని పునఃప్రారంభ పనులు గొప్పగా మొదలయ్యా యన్నారు.. అమరావతిపై విషం చిమ్మిన స్వార్థపరులు ఇప్పటికైనా పశ్చాత్తాపం వ్యక్తం చేయాలని సూచించారు..



## భక్తుల అభిప్రాయాలకు తితిదే కొత్త ఫీడ్‌బ్యాక్ విధానం

**తిరుమల శ్రీవారి భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు తితిదే ఓ కొత్త ఫీడ్‌బ్యాక్ విధానాన్ని ప్రవేశపెట్టింది.**

తిరుమల: తిరుమల శ్రీవారి భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు తితిదే ఓ కొత్త ఫీడ్‌బ్యాక్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇకపై భక్తులు తమ అభిప్రాయాన్ని వాట్సప్ ద్వారా సులభంగా తెలియజేయవచ్చు. తిరుమల, తిరుపతిలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌లను మొబైల్ ఫోన్‌తో స్కాన్ చేస్తే వాట్సప్‌లో తితిదే అభిప్రాయ సేకరణ పేజీ తెరుచుకుంటుంది. ఇక్కడ భక్తులు తమ పేరు నమోదు చేసి, తితిదేకు సంబంధించిన అన్నప్రసాదం, శుభ్రత, కల్యాణకట్ట, లడ్డూ ప్రసాదం, లగేజీ, దర్శన అనుభవం, క్యూలైన్, గదులు వంటి ఆప్షన్లు ఎంచుకోవాలి. అనంతరం టెక్స్ట్ లేదా వీడియో ఫార్మాట్ రూపంలో అభిప్రాయాలు తెలియజేయవచ్చు. సేవా ప్రమాణాలపై ఉత్తమం, సగటు, మరింత మెరుగుపర్చాలి, బాగోలేదు అని రేటింగ్ ఇవ్వొచ్చు. భక్తుల అభిప్రాయాలను తితిదే యాజమాన్యం పరిగణనలోకి తీసుకుని సేవల ప్రమాణాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటుంది.

## వసూళ్లకు పాల్పడుతున్నట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తా



నంద్యాల: నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అహోబిలంలో తాను అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు నిరూపిస్తే.. రాజీనామా చేస్తానని తెదేపా స్థానిక ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. వైకాపా నాయకులు, సాక్షి పత్రిక పదే పదే అబద్ధాలు చెప్పటం పరిపాటి అయ్యిందని విమర్శించారు. వైకాపా హయాంలో జరిగిన అక్రమాలను తాము సరిదిద్దే పనిలో ఉన్నామని, అది మింగుడుపడక తమపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

**నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ క్షేత్రం అహోబిలంలో తాను అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు నిరూపిస్తే.. రాజీనామా చేస్తానని ఆళ్లగడ్డ తెదేపా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు.**

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం

హైదరాబాద్: పేదోడి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది రూ.22వేల కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని ప్రకటించారు. పైలట్ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం చురుగ్గా జరుగుతోందని అన్నారు. మిగిలిన గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక కొద్ది రోజుల్లోనే పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ లో శిక్షణ పొందిన అసిస్టెంట్ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం సర్టిఫికెట్లు అందజేశారు. హౌసింగ్ కార్పొరేషన్‌లో 350 మంది ఔట్ సోర్సింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లకు ఆరు రోజులపాటు అధికారులు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న అసిస్టెంట్ ఇంజనీర్లకు సర్టిఫికెట్లు- అందజేశారు. అలాగే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో 21 మందికి ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. గ్రేడ్ -2లో పనిచేస్తున్న10 మంది సబ్ రిజిస్ట్రార్లను గ్రేడ్-1కి, సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న 11 మందికి గ్రేడ్-2 పదోన్నతులు కల్పించింది. పదోన్నతులు పొందిన ఉద్యోగులకు సర్టిఫికెట్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందరభంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లలో ఎక్కడ అవినీతి జరిగినా సహించేది లేదన్నారు. అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు సక్సెస్ కావాలంటే యువ ఇంజినీర్ల పాత్ర కీలకమన్నారు. ఇందిరమ్మ ఇండ్లకోసం శిక్షణ పూర్తిచేసుకున్న 390 మందియువ అసిస్టెంట్ ఇంజనీర్లంతా ఇందుకు కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలా? ఇతర పార్టీలా అన్ని పార్టీల వారికి.. అర్హులైన పేదలకే ఇండ్లు ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పేదవారికి అందాలంటే అది పేద కుటుంబాల నుంచి వచ్చిన యువ ఇంజనీర్లకే తెలుసన్నారు. ఎవరూ ప్రలోభాలు పెట్టినా డబ్బుకు ఆశపడొద్దని హెచ్చరించారు. 600 చదరపు మీటర్లు లోపే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని.. ఎక్కు జాగలో ఇళ్లు కడితే తర్వాత వచ్చే డబ్బులు ఇవ్వబోమన్నారు.

మొత్తం నాలుగు దశల్లో నిధులు విడుదల అవుతుందన్నారు పొంగులేటి. గ్రౌండ్ లెవల్ లో ప్రతి ఇంటిని పరిశీలించే బాధ్యత యువ ఇంజనీర్లదేనన్నారు. ప్రతి సోమవారం అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల నిధులు రిలీజ్ చేస్తామన్నారు. డబ్బులు రిలీజ్ చేశాక ప్రతి ఇంటిని పరిశీలిస్తామని చెప్పారు.

## హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

మహబూబ్‌నగర్: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీలు కూడా పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో ఎంపీ డీకే అరుణ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ..ప్రజల ఆకాంక్ష మేరకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన తప్పుడు కులగణన అని విమర్శించారు. కేవలం ఎన్నికల కోసమే కులగణన అనే మాట మాట్లాడారని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోయిందని ఎంపీ డీకే అరుణ విమర్శించారు. మొట్టమొదటి కులగణన 1931లో జరిగిందని ఎంపీ డీకే అరుణ గుర్తుచేశారు. ముస్లింలని బీసీ జాబితాలో చేర్చడం అంటే నిజమైన బీసీలను మోసం చేయడమేనని అన్నారు. 2026లో డీ లిమి-టె-షన్‌కి వెళ్తున్నామని అన్నారు. బీసీలు, ఓసీలకు నిజమైన న్యాయం చేసేది కేవలం ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాత్రమేనని చెప్పారు. జనగణనతో పాటు-కులగణన చేయడం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఒక గొప్ప సంకల్పమని అన్నారు. పార్టీలకు సంబంధం లేకుండా ప్రతి ఒక పేద కుటు-ంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యేలతో పాటు-గా ఎంపీలకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కోటాను కల్పించాలని.. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తానని ఎంపీ డీకే అరుణ వెల్లడించారు.

## 42సార్లు ఢిల్లీ వెళ్లినా ఏం లాభం

హైదరాబాద్:ఉపాధి హామీ పనిదినాలు 2024-25 సంవత్సరానికి 12.22 కోట్ల నుంచి 6.5 కోట్లకు తగ్గాయని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 42 సార్లు దిల్లీ వెళ్లినా ఉపాధి పనిదినాలు సగం తగ్గాయని విమర్శించారు. విషయం తెలిసినా కాంగ్రెస్, భాజపా ఎంపీలు మౌనంగా ఉన్నారని మండిపడ్డారు. ఉపాధి హామీ కూలీల వేతనాలు 4 నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. వెంటనే కూలీల పనిదినాలు పెంచాలని, బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 42 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టినా.. తెలంగాణకు సాధించింది ఏం లేదని హరీష్‌రావు విమర్శించారు. ఈ మేరకు శనివారం ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణకు జరిగే నష్టంపై నోరు మెదపకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. మరోవైపు ఉపాధి హామీ కూలీలకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని.. వారి జీవితాలతో ఆడుకుంటు-ందని హరీష్‌రావు మండిపడ్డారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు కేంద్ర ప్రభుత్వం రెండు కలిసి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని హరీష్‌రావు ఆరోపించారు. రాష్ట్రానికి మంజూరైనా నరేగా పనిదినాలను కేంద్ర ప్రభుత్వం సగానికి తగ్గించడం శోచనీయమని అన్నారు. 2024-25లో రూ.12.22 కోట్ల పనిదినాలు మంజూరు చేయగా, ఈ సంవత్సరం కేవలం రూ. 6.5 కోట్ల పనిదినాలకే పరిమితం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 మంది ఎంపీలు ఉన్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నరేగా పనిదినాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 4 నెలల వేతనాలు చెల్లించాలని హరీష్‌రావు కోరారు.

## పత్తి కొనుగోళ్లలో రూ.3వేల కోట్ల కుంభకోణం

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపణ**

హైదరాబాద్:పత్తి కొనుగోళ్లలో రూ.3వేల కోట్ల కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. పత్తి కొనుగోళ్ల కుంభకోణంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హస్తం ఉందని విమర్శించారు. రైతులు క్వింటాకు రూ.2వేలు నష్టపోయారని అన్నారు. తెలంగాణ భవన్‌లో శనివారం నాడు మీడియాతో సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. రైతు దగ్గర క్వింటాల్ పత్తిని రూ.5వేలకు కొనుగోలు చేసి... బ్రోకర్లు రూ.7 వేలకు పైగా దండుకున్నారని పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు.పత్తి కొనుగోళ్ల వ్యవహారాన్ని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు. సీసీఐ, మార్కెటింగ్ అధికారులు పత్తి రైతులను మోసం చేశారని ఆరోపించారు. పత్తి కొనుగోళ్లను సీసీఐ ఆలస్యం చేయటంతోనే.. రైతులు నష్టపోయారని చెప్పారు. కేవలం 20శాతం మంది

రైతులే సీసీఐకు పంటను అమ్ముకున్నారని అన్నారు. మిగిలిన పంటను కాంగ్రెస్ నేతలు సిండికేట్‌గా ఏర్పడి.. సీసీఐకు అమ్ముకున్నారని ఆరోపణలు చేశారు. దీపావళి సందర్భంగా.. హైదరాబాద్‌లోని ఓ హోటల్లో సీసీఐ అధికారులు, ట్రేడర్ల మధ్య జరిగిన రహస్య సమావేశంలో ఈ కుంభకోణానికి బీజం పడిందని పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపణలు చేశారు.

# మానవాళి మనుగడకు ఉగ్రవాదం ప్రమాదకరం



న్యూఢిల్లీ: మానవాళి మనుగడకు టెర్రరిజం అతి ప్రమాదకరమైనదని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని ప్రధాని మోదీ అన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. అనంతరం వీరిద్దరూ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను మోదీ ప్రస్తావించారు. రెండు దేశాలు ఉగ్రవాదం తగదని నమ్ముతున్నాయి. టెర్రరిజాన్ని సపోర్టు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న దృఢనిశ్చయంతో ఉన్నాము. సరిహద్దుల దగ్గర టెర్రరిజాన్ని అరికట్టడంతో మాకు సహకరిస్తున్నందుకు అంగోలాకు కృతజ్ఞతలు అని ప్రదాని తెలిపారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు. పహల్గాం దాడి నేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికింది. అందుకు ఆ దేశానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి మేం కట్టుబడి ఉన్నాం అని మోదీ పునరుద్ఘాటించారు. ఇటీవల బిహార్‌లో జరిగిన కార్యక్రమంలోనూ మోదీ పహల్గాం దాడి గురించి ప్రస్తావిస్తూ గట్టి హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా అని అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టు-ముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం .. ఉగ్రవాదులకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే దిశలో చర్యలు మొదలెట్టింది. సరిహద్దుల దగ్గర యుద్ధ వాతావరణం నెలకొంది. ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రవాదం గురించి తరచుగా స్పందిస్తూనే ఉన్నారు. శనివారం కూడా ప్రధాని మోదీ ఉగ్రవాదంపై మాట్లాడారు. ఉగ్రవాదులపై .. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంగోలా ప్రెసిడెంట్ జావో లూరెన్కో రాక సందర్భంగా ఆయనతో ఢిల్లీలో ఉమ్మడి ప్రెస్ కాన్ఫిరెన్స్ జరిగింది. ఈ ప్రెస్ కాన్ఫిరెన్స్ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. దాదాపు రెండు దేశాలు 40 ఏళ్లుగా భాగస్వామ్యంలో కలిసి ముందుకు నడుస్తున్నాయి. అంగోలా స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నపుడు.. ఇండియా నమ్మకం, స్నేహంతో అండగా నిలిచింది. ఆఫ్రికన్ దేశాల నుంచి మాకు గత పదేళ్లు ఎంతో వేగవంతమైన సహకారం అందింది. వ్యాపారం 100 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఎనిమిది దేశాల్లో ఒకేషనల్ -ట్రైనింగ్ సెంటర్లను తెరిచాము. ఓ ఐదు దేశాల్లో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణంలో సహకరిస్తున్నాం.. ఆఫ్రికాలో 17 కొత్త ఎంబసీలను తెరిచామని అన్నారు.

# అమరావతి పునర్నిర్మాణం ఓ పెద్ద మైలురాయి



విజయవాడ:ఏపీ రాజధాని అమరావతి అంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కడుపు మంట అంటూ మంత్రి కొలుసు పార్థసారథి ఫైర్ అయ్యారు.. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆయన.. అమరావతి రీలాంచ్ కార్యక్రమంపై స్పందిస్తూ.. రాజధాని పునఃప్రారంభ పనులు గొప్పగా మొదలయ్యా యన్నారు.. అమరావతిపై విషం చిమ్మిన స్వార్థపరులు ఇప్పటికైనా పశ్చాత్తాపం వ్యక్తం చేయాలని సూచించారు.. అలా చేస్తే.. తెలుగు ప్రజలు క్షమించక పోయినా.. దేవుడు వారిని క్షమిస్తారని వ్యాఖ్యానించారు.. ఇక, అమరావతి రీలాంచ్ సభకు వచ్చేందుకు వాహనాలు సరిపోక వేలమంది గ్రామాల్లో ఉండిపోయారని తెలిపారు.. సభలో సీఎం చంద్రబాబు నాయుడు పనితీరుపై ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంపై ఆయనకు ఉన్న కమిట్‌మెంట్‌ను తెలియజేస్తాయన్నారు పార్థసారథి.. అమరావతి శక్తిని సాక్ష్యాత్తు ప్రధాని మోడీ గుర్తించి కీర్తించారు.. అమరావతి దేవతల రాజధాని అని మోడీ పేర్కొన్నారని గుర్తుచేశారు.. కానీ, అమరావతి భ్రమరావతి అని గత పాలకులు వ్యాఖ్యానించారని మండిపడ్డారు.. గత పాలకులు అమరావతి ప్రాధాన్యతను అవసరాన్ని ఇప్పటి-కై-నా గుర్తించాలని సూచించారు.. ఇక, అమరావతి సభ సమయంలో అగ్ని ప్రమాదం వెనుక ఎవరైనా ఉంటే దానిపై పోలీసులు విచారణలో గుర్తిస్తారని తెలిపారు. అమరావతిని రాజధానిగా రాష్ట్ర ప్రజలు గుర్తించారు.. వైసీపీ గుర్తించాల్సిన అవసరం లేదు. . గుర్తించాలానే ఆలోచన విధానం వారికి లేదన్నారు. . అమరావతి అంటే వైసీపీకి కడుపు మంట అంటూ ఫైర్ అయ్యారకు.. మరోవైపు.. అమరావతికి చట్ట బద్దత కల్పించే అంశంపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటు-ందని తెలిపారు మంత్రి కొలుసు పార్థసారథి..

## రేషన్‌కార్డుదారులకు శుభవార్త

**కెవైసీ గడవు జూన్ 30 వరకు పొడిగింపు**

అమరావతి:ఆంధ్రప్రదేశ్‌లో రేషన్‌కార్డు దారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కొత్త రేషన్‌కార్డులను జారీ చేసేందుకు కసరత్తు చేపట్టిన సర్కార్.. కార్డుల జారీకి ముందు రేషన్‌కార్డుకు ఈ కేవైసీ ప్రక్రియను మొదలుపెట్టింది. ఇందుకోసం ఏప్రిల్ 30 వరకు రేషన్ కార్డు ఈ కేవైసీ చేసుకునేందుకు గడువు విధించింది. అయితే ఏప్రిల్ 30 తేదీ దాటినప్పటికీ కొందరు ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయలేదు. ఈ క్రమంలో కేవైసీనీ చేసుకునేందుకు గడువును జూన్ 30 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు చేసింది. ఆ గడువు లోపు ఈకేవైసీని పూర్తి చేయాలని స్పష్టం చేసింది. బోగస్ కార్డులను ఏరివేయడంతో పాటు- రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకు ఈ కేవైసీ ప్రక్రియను తీసుకువచ్చింది ప్రభుత్వం. రేషన్‌కార్డులు ఉన్న వారు రేషన్ డీలర్లు, ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి ఈ కేవైసీ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అలాగే ఆన్‌లైన్‌లో కూడా ఈ కేవైసీని చేసుకునే విధానాన్ని కూడా అమలులోకి తీసుకొచ్చారు.

చాలా గ్రామాల్లో ఇంటర్నెట్ సౌకర్యం సరిగా లేక ఇబ్బందులు పడ్డారు. దీంతో రేషన్ డీలర్లపైనే ఆధారపడాల్సి వచ్చింది. కానీ ఈకేవైసీ చేసేందుకు కొందరు రేషన్ డీలర్లు డబ్బులు డిమాండ్ చేసినట్లు-తెలుస్తోంది. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జూన్ 30 లోపు ఈ కేవైసీని దగ్గరలోని రేషన్ డీలర్ల వద్ద లేదా ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# మద్య నియంత్రణతోనే నేరాలకు అడ్డుకట్ట!

భారీగా మద్యం అమ్మకాలు సాగాలన్నదే ప్రభుత్వాల లక్ష్యంగా ఉంది. మద్యంతో ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో ప్రభుత్వాలు గమనించడం లేదు. మద్యం ఆదాయంతో కిలో రూపాయి బియ్యం, పెన్షన్లు ఇవ్వడానికి, ఉచి పథకాలకు ప్రభుత్వాలు అలవాటు పడ్డాయి. అందుకే మద్యనిషేధాన్ని అమలు చేయడం లేదు. తాగి చచ్చినా ఫర్వాలేదు... మద్యం అమ్మకాలు సాగాలి.. ఆదాయం పెరగాలన్న ధోరణిలో రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలు ఇందుకు భిన్నంగా లేవు. నిజానికి ఉచిత పథకాలు ఆపితే మద్యం అమ్మకాల వైపుచూడాల్సి రాదు. తెలుగు రాష్ట్రాల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాలపై అదుపు లేకుండా పోతోంది. మద్యం ధరలు పెంచినా అమ్మకాలు ఆగడం లేదు. మద్యం ప్రధాన ఆదాయ వనరు కావడంతో తెలుగు రాష్ట్రాల్లో అమ్మకాలపై అజమాయిషీ లేకుండా పోతోంది. బ్రాండ్ ఏదైనా డబ్బులు తెచ్చి పెడుతోంది. మద్యం, గంజాయి వంటివి అందుబాటులో ఉండడంతో జులాయిలు అకృత్యాలకు తెగబడుతున్నారు. మత్తులో ఉన్న వారిలో దూకుడు స్వభావం, విపరీత ధోరణి ఉంటుంది. ఇదే నేరాలకు దారి తీస్తోంది.విపరీత ప్రవర్తన, సమాజంపై ద్వేష భావం ఉండేవారికి మద్యం మత్తు తోడైతే అది తీవ్రమైన నేరాలకు కారణమవుతుంది. అందువల్ల మద్యం,గంజాయి లభ్యం కాకుండా అరికట్టే మార్గాలు ఆలోచించాలి. అకృత్యాల కట్టడికి ఏం చేయాలన్నది చర్చించాలి. మహిళలపై లైంగిక నేరాలు, అత్యాచారాలకు పాల్పడు తున్న వారిలో మద్యం మత్తులో ఉన్నవారెందరన్నది గణాంకాలు తీయాలి. అలాగే ఎక్కడపడితే అక్కడ మద్యం లభిస్తోంది. దీనికి తోడు గంజాయి లభ్యత కూడా పెరిగింది. చెడు సావాసాలతో మత్తులో మునిగి నేరాలకు పాల్పడుతున్నారు. దీనికంతటకీ నిరుద్యోగం, పనులు లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఇవన్నీ అరికట్టేందుకు ఏం చూయాలో ఆలోచించి ముందుకు కదిలితేనే నేరాలను అరికట్టగలం. ఇటీవల గంజాయి కూడా విపరీతంగా పట్టుబడుతోంది. ఎంతగా స్వాధీనం చేసుకున్నా రవాణా ఆగడం లేదు. దీనికి కారణం మార్కెట్లో డిమాండ్ కారణంగా గంజాయి పెంపకానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎపితో పోలిస్తే తెలంగాణలో మద్యం అమ్మకాలు పెరిగాయి. మద్యం అమ్మకాలతో పాటు నేరాలు, ఘోరాలు కూడా పెరుగుతున్నాయి. మద్యం మత్తులోనే నేరాలు జరుగుతున్నట్లు పోలీసులు కూడా అంగీకరిస్తున్నారు. అత్యాచారాలు, దొంగతనాలు, కిడ్నాప్‌లు ఇలా అనేక రకాలైన నేరాలకు మద్యం కారణం అవుతోంది. సంపూర్ణ మద్యనిషేధం విధిస్తామని అధికారంలోకి వచ్చినప్పుడు నాటి సిఎం జగన్ హామీ ఇచ్చి డొల్ల కంపెనీల బ్రాండ్లతో వేలకోట్లు సంపాదించారు. మద్యం కుంభకోణంపై ఇప్పుడు సిట్ విచారణ సాగుతోంది. మద్యం అమ్మకాలు లేకపోతే ప్రభుత్వం నడిచే పరిస్థితిలో లేదు. దీంతో మద్యం అమ్మకాలను బాహాటంగానే ప్రోత్సహిస్తున్నారు. ఇష్టం వచ్చిన బ్రాండ్లతో అమ్మకాలు చేసి ఖజానా నింపుకుంటున్నారు. ఈ క్రమంలో అక్కడా..ఇక్కడా అన్న తేడా లేకుండా నేరాలు పెరుగుతున్నాయి. అంతెందుకు పార్టీ కార్యకర్తలకు మందు లేనిదే కాలు బయట పెట్టడం లేదు. పార్టీ ఏదైనా.. కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనాల్లో మద్యంతోపాటు ముక్క లేనిదే కదలడం లేదు. అత్యాచార ఘటనల్లో అనేకం కేవలం మద్యం కారణంగానే జరిగినట్లుగా గుర్తించారు. రేపిస్టులకు కఠిన శిక్షలు పడితే ఇలాంటి దారుణాలు చోటుచేసుకోవు. ప్రభుత్వం తాము కఠినంగా ఉన్నామని అనుకుంటే సరిపోదు. కఠినంగా ఉంటున్నారన్న సందేశం ప్రజల్లోకి వెళ్లగలిగేలా చేయాలి. అప్పుడే ఇలాంటి ఘటనలు జరగవు. అలా చేయాలనుకున్న వారు కూడా జంకుతారు.అక్రమాలు, అకృత్యాలపై ప్రభుత్వాలు ఉదాసీనంగా ఉండడం వల్లనే దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటి ఘటనలు నిత్యకృత్యంగా మారాయి. అవి ఒక్క ఎపిలోనే జరుగు తున్నాయని చెప్పడానికి లేదు. తెలంగాణతో పాటు ఘనత వహించిన యూపిలో కూడా జరుగుతూనే ఉన్నాయి. గొప్పలుచెప్పుకుంటున్న కమ్యూనిస్టుల ఏలుబడిలో ఉన్న కేరళలోనూ జరుగుతున్నాయి. రాక్షసులకు ప్రాంతం ఏదన్నది ముఖ్యం కాదు. రాక్షస ప్రవృత్తి ఉన్నవారు ప్రపంచమంతా నిండి ఉన్నారు. అలాంటి వారికి మద్యం తోడవుతోంది. వారికి కఠిన శిక్షలు అమలు చేయాల్సి ఉంది. ఏదైనా అరాచక సంఘటన జరిగినప్పుడు ఉమ్మడిగా ఎలా ముందుకు వెళ్లాలన్న ఆలోచనచేయాలి. ఇకపోతే ఇటీవల చోటు చేసుకుంటున్న సామూహిక అత్యాచార ఘటనలను చూస్తే సామాన్యలకు కూడా భయమేస్తోంది. బయటకు రావాలంటేనే జంకాల్సిన పరిస్థితి ఉంది. చిన్నపిల్లలను కూడా వదలడం లేదు. కొన్ని సందర్భాల్లో న్యాయస్థానాలు కఠిన శిక్షలు విధించి కొంత ఊరటను కలిగిస్తున్నాయి. ఇలాంటి ఘటనలన్నింటికి మద్యపానం, మాదక ద్రవ్యాల వాడకం అన్నది ప్రధాన కారణమవుతోంది. పోలీసలు దర్యాప్తుల్లో ఇదే తేలుతోంది. ఆయా ఘటనల్లో నిందితులు పూటుగా మద్యం సేవించి.. ఆ మైకంలో ఉచ్చనీచాలు మరచి దుశ్చర్యలకు తెగబడుతున్నారు. మద్యం, గంజాయి విచ్చల విడిగా లభిస్తుండటంతో ఆ మైకంలో పైశాచికత్వానికి ఒడిగడుతున్నారు. అత్యాచార ఘటనల్లో అరెస్టవుతున్న నిందితుల్లో 60 శాతం మంది వరకూ మద్యం మత్తులో ఉన్నప్పుడే ఆ పైశాచిక చర్యకు పాల్పడుతున్నట్లు వెల్లడవుతోంది. మద్యం విచ్చలవిడిగా అమ్మడం,మాదక ద్రవ్యాల విషయంలో కఠిన చర్యలు తీసుకోక పోవడం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో పాలకులు గుర్తించాలి. మత్తులో పేట్రేగుతున్న ఉన్మాదులు..వరుసగా సామూహిక అత్యా చార ఘటనలకు పాల్పడుతున్న తీరును ఎలా ఎదుర్కోవాలన్న ఆలోచన చేయాలి. అత్యాచార ఘటనల నిరోధానికి ఉమ్మడిగా పోరాడాలి. దీనికి ఫలానా వారు ప్రభుత్వంలో ఉన్నారు కనుక వారే బాధ్యులని నిందించలేం. ఎందుకంటే వారు చేసే అకృత్యాలకు అధికారపార్టీ వారు లైసెన్స్ ఇవ్వలేదు. వారు మద్యం మత్తులో చేసే ఘటనలు కనుక మద్యం అమ్మకాలపై ఆలోచన చేయాలి. ఇలాంటి ఘటనల్లో దోషులకు కఠిన శిక్షలు వేసేలా చేయాలి. మత్తులో ఉన్నవారికి విచక్షణ ఉండదు. తమ చర్యలపై నియంత్రణ ఉండదు. పశువాంఛ బయటపడే క్రమంలో అమానుష చర్యలకు తెగబడుతుంటారు. అలాంటి సందర్భాల్లో బాధితులు ఎవరైనా వారిని ఎదిరించినా, వారి నుంచి తప్పించుకోవటానికి ప్రయత్నించినా మరింత రెచ్చిపోతారు. హింసాత్మక చర్యలకు దిగుతారు. వీటిని మానసిక నిపుణులు కూడా అంగీకరిస్తున్నారు. మద్యం మత్తులో ఉండే వ్యక్తికి అదే మైకంలో ఉన్న మరో ఇద్దరు, ముగ్గురు తోడైతే వారి పశుత్వానికి అడ్డూ అదుపు ఉండదు. అలాంటి సందర్భాల్లో వారికి నిస్సహాయంగా, ఎదురించలేని స్థితిలో మహిళలు ఎవరైనా కనిపిస్తే అఘాయిత్యానికి తెగబడతారు. తాను ఒక్కడినే కాదని.. తనతో పాటు మరి కొందరు ఉన్నారన్న భరోసాతో మరింతగా రెచ్చి పోతారు.

## బుగ్గమఠం భూముల సర్వే

**తిరుపతి:** తిరుపతిలో బుగ్గమఠం భూముల సర్వేను అధికారులు చేపట్టారు. ఈ సర్వేలో డిస్ట్రిక్ట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ల్యాండ్ సర్వేయర్ చిట్టిబాబు, దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. 16వ ఆర్థిక సంఘం పర్యటన దృష్ట్యా గత నెలలో సర్వే వాయిదా పడిన విషయం తెలిసిందే. ఆక్రమిత బుగ్గమఠం భూముల సర్వే కోసం గత నెల 11న దేవాదాయ శాఖ నోటీసులు ఇచ్చింది. మాజీ మంత్రి పెద్దిరెడ్డితోపాటు- మరో నలుగురికి నోటీసులు ఇచ్చారు.సర్వే నంబర్లలో 3.88 ఎకరాలు ఆక్రమించినట్లు నోటీసులు అందించారు. అయితే.. ఆ భూములతో తనకు సంబంధం లేదని మాజీ మంత్రి పెద్దిరెడ్డి పేర్కొన్నారు. తన సోదరుడు ద్వారకానాథరెడ్డి కొనుగోలు చేశారని చెప్పారు.

# మద్దతు ధరలు లేక రోడ్డెక్కుతున్న అన్నదాతలు



అమరావతి::రాష్ట్రంలో కనీస మద్దతు ధరలు లభించక రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా వారి గోడును సీఎం చంద్రబాబు పట్టించు కోవడం లేదని వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. కనీస మద్దతు ధరలు లభించక, పెట్టిన పెట్టు-బడులూ రాక రైతులు అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారు.. మీరు, మీ మంత్రులు, అధికార యంత్రాంగం కనీసం వారివైపు కన్నెత్తి కూడా చూడకపోవడం ధర్మమేనా? అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. ఇక, మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జలు, రాగులు, వేరు శెనగ, టమోటా, అరటి, చీని, పొగాకు ఇలా ఏ పంట చూసినా కనీస మద్దతు ధరలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చొరవ చూపి, మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్న కనీస బాధ్యతను విస్మరించారని మండిపడ్డారు. పైగా డ్రామాలతో ఆ రైతులను నిలువునా మోసం చేస్తున్నారు.. ఇది న్యాయమేనా? అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక, మిర్చి విషయంలో కూడా

చంద్రబాబు రైతులను నమ్మించి మోసం చేశారని మాజీ ముఖ్యమంత్రి జగన్ పేర్కొన్నారు. మిర్చి కొనుగోలు అంశం కేంద్రం పరిధిలో లేకపోయినా, నాఫెడ్ కొనుగోలు చేస్తుందని మొదట నమ్మబలికారు.. క్వింటాకు రూ.11,781కు కొంటామని చెప్పి, ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టకుండా రైతన్నలను మభ్యపెట్టారని తెలిపారు. అన్నం పెట్టే రైతులకు కూటమి ప్రభుత్వం సున్నం రాసిందన్నారు. మా హయాంలో ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3 వేల కోట్లు- పెట్టి, ఐదేళ్లలో రూ.7, 796 కోట్లు- ఖర్చు చేశాం.. చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని కనీస మద్దతు ధరల జాబితాలో లేని పొగాకు సహా అనేక పంటల రైతులను ఆదుకున్నామన్నారు. మీరు కొత్తగా ఏం చేయకపోయినా, కనీసం మా విధానాన్ని కొనసాగించి ఉంటే రైతులకు ఊరట లభించేది కదా?.. పైగా ఈ ఏడాది బడ్జెట్లో రూ.300 కోట్లు- కేటాయించడం దారుణమని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. అయితే, ధాన్యం, కోకో, పొగాకు, ఆక్వా రైతులు ఆయా జిల్లాల్లో ఆందోళనలు చేస్తుంటే.. ఇప్పటికీ రోమ్

చక్రవర్తి ఫిడేలు వాయించినట్లు-గా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు. జనాభాలో 60 శాతం మంది ప్రజలు ఆధారపడే వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల అది తీవ్ర సంక్షోభానికి దారి తీస్తే, లక్షల మంది ఉపాధికి గండిపడితే దానికి బాధ్యత ఎవరు తీసుకుంటారు? అని ప్రశ్నించారు. కాగా, వెంటనే కూటమి ప్రభుత్వం తరఫున మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్నారు. కనీస ధరలు లభించని పంటల విషయంలో ప్రభుత్వమే జోక్యం చేసుకుని, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని జగన్ మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ఈరోజు న్యూఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్ నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి.

ఉదయం న్యూస్ వనపర్తి



జాతీయ స్థాయిలో కులగణనను చేపట్టాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) తీర్మానం చేయడం పట్ల నాగర్ కర్నూలు ఎంపీ డా. మల్లు రవి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం నాడు జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే కులగణనలో తెలంగాణ మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాల్సిన నమూనాగా తీసుకోవాలని తీర్మానం చేయడం ఎంతో గర్వకారణమని తెలిపారు.తెలంగాణలో సీఎం శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపట్టిన కులగణన సర్వేను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారులి. “తెలంగాణ ప్రభుత్వం ఒక ముఖ్యమైన సామాజిక మార్పుకు బాటలు వేసింది. సీఎం చొరవతో రాష్ట్రంలో కుల గణన సర్వేను సమర్థవంతంగా, శాస్త్రీయంగా పూర్తిచేయగలిగారు. ఈ ప్రక్రియలో భాగమైన మంత్రివర్గం, అధికారులు, క్రిందస్థాయి సిబ్బంది అందరి కృషి అభినందనీయం,” అని డా. మల్లు రవి పేర్కొన్నారు.సమాజంలో వాస్తవంగా ఏ వర్గాలు, కులాలు ఎంత శాతం ఉన్నాయన్న సమాచారం ప్రభుత్వం చేతిలో స్పష్టంగా ఉండాలి. అప్పుడే ఆయా వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం సమర్థవంతమైన ప్రణాళికలు చేపడుతుందని ఆయన అన్నారు. కేంద్రం కూడా తెలంగాణ మాదిరిగానే సమగ్రంగా కుల గణనను చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని రద్దు చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీలకు రిజర్వేషన్లు అమలు చేసేలా ఆర్టికల్ లి15(5)లిను తక్షణమే అమలు చేయాలని డా. మల్లు రవి విజ్ఞప్తి చేశారు.“తెలంగాణ మోడల్ ను,ముఖ్యమంత్రి,రాష్ట్ర ప్రభుత్వ కృషిని గుర్తించినందుకు గాను ఆయన మరోసారి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులకు, కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## వీధి కుక్కల దాడిలో మరణించిన బాలుడి కుటుంబానికి 5 లక్షల ఎక్స్ గ్రేషియో ప్రకటించిన ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి

బేతంచర్ల, ఉదయం న్యూస్:



బేతంచెర్ల పట్టణంలోని , హనుమాన్ నగర్ రైల్వే బ్రిడ్జి సమీపంలో, శుక్రవారం, సయ్యద్ భాష, ఆశా దంపతుల, మూడవ కుమారుడు సయ్యద్ మోదీన్ (4) వీధి కుక్కల దాడిలో ప్రమాదవశాత్తు గాయపడి తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న , డోన్ ఎమ్మెల్యే, కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి టిడిపి నాయకులను, చనిపోయిన బాలుడు ఇంటి వద్దకు వెళ్లి విషయం తెలుసుకోవాలని ఆదేశించారు. జరిగిన సంఘటన స్థానిక టిడిపి నాయకులు ఎమ్మెల్యేకు వివరించగా, ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి వీడియో కాల్ లో మాట్లాడుతూ మృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ , బాలుడు కుటుంబానికి తక్షణ సహాయం కింద 5 లక్షల రూపాయలు బేతంచెర్ల మున్సిపల్ కౌన్సిల్ తరఫున 2 లక్షలు, నంద్యాల జిల్లా కలెక్టర్ వారు ప్రభుత్వం తరఫున 3 లక్షలు మొత్తంఐదు లక్షల ఎక్స్ గ్రేసీయా ప్రకటిస్తున్నట్లు తెలియజేశారు.ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ , ఇటువంటి సంఘటనలు , పునరావృతం, కాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.స్థానిక టిడిపి నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే గారు సమయానికి అందుబాటులో లేనందున, బాధిత కుటుంబ సభ్యులతో వీడియో కాల్ మాట్లాడించడం జరిగిందని, త్వరలోనే ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గారు, మృతుని, కుటుంబ సభ్యులను పరామర్శించడం జరుగుతుందని వారు అన్నారు. ఈ పరామర్శ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్, లేబర్ కమిషనర్ నసీర్ ఉన్నిసా బేగం టిడిపి నాయకులు, టిడిపి కౌన్సిలర్స్, మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## కాంగ్రెస్ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీజీ గారికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

### శ్రీ రాహుల్ గాంధీ గారికి మా హృదయపూర్వక ధన్యవాదాలు!

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి



ఎమ్మిగనూరు పట్టణంలో కులగణను దేశవ్యాప్తంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ గా స్వాగతిస్తున్నామని ఎమ్మిగనూరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎం.కాశీం వలి తెలిపారు. శనివారం రోజున అంబేద్కర్ విగ్రహానికి ముందుగా పూలమాల వేసి రాహుల్ గాంధీ ఫ్లెక్సీ కి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఈ దిశగా ప్రథమంగా దేశంలో కులగణనను తీయాలనీ రాహుల్ గాంధీ గారు తీసుకున్న నిర్ణయం దేశంలోని బలహీన వర్గాలకు మరియు సామాజిక న్యాయం సాధించడంలో కీలకమైందన్నారు.తెలంగాణ మోడల్‌ను దృష్టిలో పెట్టుకుని, ఈ కుల గణాంకాలు సమాజంలోని అన్ని వర్గాలకు అవసరమైన అభివృద్ధి దిశగా ముందడుగు వేసే అవకాశం కలిగిస్తుందని ,కాంగ్రెస్ పార్టీ ఈ కుల గణాంకాల ప్రక్రియని సమర్థంగా అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఇస్తుంది. ఈ గొప్ప చర్యకు పట్ల రాహుల్ గాంధీ గారికి ధన్యవాదాలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ మరొకసారి పూర్వ వైభవం సాధిస్తుందని తెలిపారు. దేశ ప్రజల అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమన్నారు. పార్లమెంట్లో మరియు రాజ్యసభలో కాంగ్రెస్ శ్రేణులు అనేక పోరాటాలు నిర్వహించడంతోనే కులగణన అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి అమలు చేయుటకు నిర్ణయం తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ.జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్,రాజు, రఫిక్,లోకేష్,అసిఫ్,యోసన్న,అజయ్,విష్ణు,హర్ష,చంద్రాభష,పాల్గొన్నారు.

## పాక్‌పై భారత్ మరో ఆర్థిక దాడి

న్యూఢిల్లీ:దేశ భద్రతను దృష్టిలో ఉంచుకుని, పాకిస్థాన్‌పై ఆర్థికంగా ఒత్తిడి తెచ్చేందుకు భారత ప్రభుత్వం పాక్ దిగుమతులపై నిషేధం విధించింది. ఈ నిషేధం విదేశీ వాణిజ్య విధానం 2023లో భాగంగా కొత్త నిబంధనగా చేర్చబడింది. దీనిలో భాగంగా, పాకిస్థాన్ నుంచి ఉత్పత్తులు దిగుమతి చేసుకునే లైసెన్సులను రద్దు చేయడం, ఎలాంటి సరుకుల ప్రవేశానికి అనుమతి ఇవ్వకపోవడం వంటి చర్యలు తీసుకున్నారు. ఈ నిషేధంతో పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం పడే అవకాశముంది. భారత ప్రభుత్వం ఈ చర్యను అంతర్జాతీయ వేదికలపై కూడా న్యాయబద్ధంగా నిలబెట్టే ప్రయత్నం చేయనుంది. ఉగ్రవాదంపై పోరులో ఇది ఒకటని తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్–పాకిస్థాన్ సంబంధాలు మరింత దిగజారాయి. ఈ క్రమంలోనే భారత ప్రభుత్వం పాకిస్థాన్ నుంచి అన్ని రకాల దిగుమతులపై నిషేధం విధించింది. జాతీయ భద్రత, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నిషేధం వెంటనే అమలులోకి వచ్చింది. రవాణాలో ఉన్న వస్తువులతో సహా పాకిస్థాన్ నుంచి వచ్చే లేదా ఆ దేశం నుంచి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులపై వర్తిస్తుంది.ఈ క్రమంలో పాకిస్థాన్‌లో లేదా అక్కడి నుంచి ఎగుమతి చేయబడిన అన్ని వస్తువుల దిగుమతి లేదా రవాణా అన్నీ కూడా వెంటనే నిషేధించబడతాయి. ఈ నిషేధానికి మినహాయింపు కోసం భారత ప్రభుత్వం ముందస్తు అనుమతి అవసరమని వాణిజ్య మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్‌లో పేర్కొంది.

పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడితో దాయాదితో అన్ని రకాల దౌత్య సంబంధాలు తెంచుకుంటోన్న భాతర్ ఇలా మరో గట్టి షాకిచ్చింది. దేశ భద్రత, ప్రజా విధాన ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు– తెలిపింది. పాకిస్థాన్ నుంచి మన దేశానికి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులకు ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టం చేసింది.పాకిస్థాన్‌లో ఉత్పత్తి అయ్యే లేదా ఆ దేశం నుంచి భారత్‌కు వచ్చే అన్నిరకాలా వస్తువుల ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులపై నిషేధం విధిస్తున్నాం. అనుమతులు ఉన్న ఉత్పత్తులైనా, స్వేచ్ఛాయుత దిగుమతులైనా సరే పాక్ నుంచి ఎలాంటి వస్తువులను అనుమతించబోం. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుంది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయి. ఈ నిషేధం నుంచి ఏవైనా మినహాయింపులు కావాలంటే.. భారత ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరని వాణిజ్య మంత్రిత్వ శాఖ తమ నోటిఫికేషన్‌లో వెల్లడించింది.

# నిస్వార్థ సేవలకు గుర్తింపు ఉంటుంది

### డాక్టర్ చంద్రశేఖర్ వైద్యునిగా అందించిన సేవలే వైస్ ఛాన్స్ లర్ ను చేశాయి...

### జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా...













కర్నూలు, మే 03:-ఉదయం న్యూస్

కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కార్డియాలజీ విభాగపు అధిపతి డాక్టర్ చంద్రశేఖర్ అందించిన వైద్య సేవలు ఆయనను ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ను చేశాయని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.జి. జి, హెచ్ సూపర్ స్పెషాలిటీ కార్డియాలజీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ చంద్రశేఖర్ ను ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ గా నియమించిన సందర్భంగాశనివారం కార్డియాలజీ విభాగపు సమావేశ మందిరంలో నిర్వహించిన సన్మాన సభలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు..

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... డాక్టర్ చంద్రశేఖర్ వైద్యులుగా జిల్లా ఆసుపత్రిలో పనిచేయడం అందరి మన్ననలు పొందడం వలన పదవీ విరమణ తర్వాత కూడా కార్డియాలజీ విభాగానికి అధిపతిగా కొనసాగిస్తూ ఉండడం , ఇక్కడే పనిచేస్తూ ఉండడం వలన ఆయన ఈ రోజు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ కి వైస్ ఛాన్సలర్ గా నియమింపబడ్డారని తెలిపారు. ఆయనను వైస్ ఛాన్స్ లర్ గా ఎన్నుకోవడం గొప్ప విషయం అని కలెక్టర్ తెలిపారు. “ మనం చేసే సేవలే మనకి గుర్తింపుని తీసుకు వస్తాయని “ జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ కి రాయలసీమ నుండి వైస్ ఛాన్స్ లర్ గా ఎన్నుకోబడ్డ మొట్ట మొదటి వ్యక్తి డాక్టర్ చంద్రశేఖర్ అని తెలిపారు. మన డాక్టర్ వైస్ ఛాన్సర్ గా నియమింపబడడం వలన కర్నూలు మెడికల్ కాలేజీ కి మరియు జిల్లా ఆసుపత్రికి మరింత మంచి జరుగుతుందని , అదనంగా సౌకర్యాలు వచ్చే అవకాశం పుష్కలంగా ఉంటాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ... కర్నూలు జిల్లా పర్ల లోనే ఇంటర్మీడియట్ చదివాను, ఇక్కడే మెడికల్ కాలేజీ లో చేరానని తెలిపారు. వివిధ కోర్సుల అనంతరం కార్డియాలజీ విభాగంలో దాదాపు 20 సంవత్సరాల సేవలు చేస్తూ విభాగాన్ని అభివృద్ధి చేశానని, హాస్పిటల్ సూపరిండెంట్ గా కూడా పనిచేశానని తెలిపారు. ఉమ్మడి జిల్లా ప్రజలు, నాయకుల ఆశీర్వాదంతో ఈరోజు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ గా నియమింపబడ్డానని అందుకు అందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని తెలిపారు. ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు నన్ను గుర్తించి నాకు ఛాన్సలర్ గా అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని తెలియజేశారు. రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, 19 ప్రైవేట్ మెడికల్ కాలేజీలు ఉన్నాయని, అన్నింటిని సందర్శించిన తరువాత కార్యాచరణ సిద్ధం చేసుకుని చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. కర్నూలు మెడికల్ కాలేజ్ మరియు ఆసుపత్రి అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సమయంలో అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

ఆసుపత్రి సూపరిండెంట్ వెంకటేశ్వర్లు , మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ డాక్టర్ చంద్రశేఖర్ సేవల ను కొనియాడుతూ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మెమోరియల్ గోల్డ్ మెడల్ సాధించిన డాక్టర్ మహేష్ %వీణ% ని , డాక్టర్ చంద్రశేఖర్ మరియు కలెక్టర్ పి.రంజిత్ బాషా ల ను సన్మానించారు.

## ఘనంగా ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బేతంచర్ల,ఉదయం న్యూస్:



బేతంచర్ల పట్టణంలోని సీపీఐ కార్యాలయ నందు ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ మండల నాయకులు మధు అధ్యక్షత వహించారు. ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర సమితి సభ్యులు భార్గవ్ జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం దాదాపు 12 సంవత్సరాలు పైబడి అధికారంలో ఉన్నా అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని దేశంలో యువతకు ఇచ్చిన మాటను గాలికి వదిలేసి తన మిత్రులైన అంబానీ అదానిలకు ఈ దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రైవేట్ కార్పొరేట్ ఆస్తులన్నీ కట్టబెడుతున్నారని మండిపడ్డారు, రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం జనసేన బిజెపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో యువతకు అనేక హామీలు ఇచ్చి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 38 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మాట ఇచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్న దాని ఊసే ఎత్తలేదని, మరోపక్క నిరుద్యోగులందరికి నిరుద్యోగ భృతి ఇస్తామని, యువతకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న నిరుద్యోగ వ్యతిరేక విధానాలపైన పోరాటాలకు యువత సిద్ధం కావాలని పిలుపునిచ్చారు భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ఆక్ట్ ఆమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ ఏఐవైఎఫ్ మండల నాయకులు ప్రదీప్ సాయి సూర్య తేజ రాజు విజయ్ నాగరాజు మధుసూదన్ మధు దుస్వంతు మద్దిలేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన ఏఆర్ కానిస్టేబుల్ డివిఆర్ రాజు కుటుంబానికి

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



పోలీస్ కుటుంబాలకు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి అండగా భద్రత స్కీమ్ విధినిర్వహణలో మృతిచెందిన పోలీసులకు డిపార్ట్మెంట్ ఎప్పుడు అండగా ఉంటుంది.

2024 డిసెంబర్ నెలలో అనారోగ్యంతో మరణించిన ఏఆర్ కానిస్టేబుల్ డివిఆర్ రాజు కుటుంబ సభ్యులకు పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున అందవలసిన బెనిఫిట్స్ లో భాగంగా పోలీస్ డిపార్ట్మెంట్ భద్రత నుండి వచ్చిన 8 లక్షలు చెక్కులను కుటుంబ సభ్యులకు అందజేసిన పోలీస్ కమిషనర్ తదనంతరం వాళ్ళ కుటుంబ ఆర్థిక పరిస్థితి తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ప్రతి పైసను జాగ్రత్తగా పిల్లల పేరుపై ఫిక్స్ డిపాజిట్ చేయాలని సూచించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. విధినిర్వహణలో మృతి చెందిన పోలీస్ కుటుంబ సభ్యులకు డిపార్ట్మెంట్ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. రాజు కుటుంబ సభ్యులకు రావలసిన మరికొన్ని బెనిఫిట్స్ త్వరలో అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఏసీపి రవీందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, బి సూపరిండెంట్ అలీషా పలుషా నిమ్మల, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్ రవిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి గురించి జిల్లా కలెక్టర్ రంజిత్ భాషతో చర్చించిన ఆలూరు జనసేన పార్టీ ఇంచార్జి తెర్నేకల్ వెంకప్ప

ఉదయం న్యూస్: దేవనకొండ మే 3



ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి కోసం కలెక్టర్ రంజిత్ భాష ని శనివారం కలెక్టరేట్ లో ఆలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప మర్యాదపూర్వకంగా కలిశారు. దాదాపు 30 నిమిషాల పాటు అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది.ప్రధానంగా చర్చించిన అంశాలు:1. పందికోన రిజర్వాయర్ కోసం అవసరమైన 250 కోట్లు, (ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి ఆశీస్సులతో)

2. త్రాగునీటి సమస్యలు (జల జీవన్, అమృతధార పథకాల ద్వారా)
3. పంచాయతీ నిధుల సక్రమ వినియోగం
4. గ్రామ రహదారులు, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ
5. క్రమశిక్షణ రాజకీయాల ద్వారా అభివృద్ధి లక్ష్యంఆలూరు నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతం కాబట్టి ప్రత్యేక దృష్టి చూపాలని కలెక్టర్ రంజిత్ భాషని కోరారు.అలానే తెర్నేకల్ వెంకప్ప గత వారం డిప్యూటీ సీఎం ఆఫీస్ అధికారులతో విజయవాడలో సమావేశమై, నియోజకవర్గానికి అవసరమైన బడ్జెట్ గురించి చర్చించారు. త్వరలో మళ్లీ విజయవాడ వెళ్లి మరింత స్పష్టతతో చర్చిస్తానని తెర్నేకల్ వెంకప్ప తెలిపారు.

# సిబ్బంది విధులను క్రమశిక్షణతో నిర్వహించాలి:

**అదిలాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



సిబ్బంది ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి విధులలో చెడు వ్యసనాల ను కలిగి ఉండరాదు.
అనవసరంగా తెలియని వ్యక్తులకు పూచికత్తు షూరిటీ ఇవ్వకుండా ఉండటం మంచిది.
వయసు పైబడిన సిబ్బందికి ప్రత్యేకంగా యోగ సాధన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ.
సిబ్బంది విధులను నిర్వర్తించే క్రమంలో క్రమశిక్షణతో ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ప్రతి శనివారం రోజున స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు సిబ్బంది ప్రతి ఒక్కరికి పరేడ్ నిర్వహించ బడుతుందని, పరేడ్ వల్ల సిబ్బంది ఒకరి మధ్య ఒకరికి మధ్య సత్సంబంధాలు మెరుగు పడతాయని, అదేవిధంగా సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ వ్యాయామం చేస్తూ ఉండాలని తెలిపారు. పరేడ్లో మొదటగా రిజర్వ్ ఇన్స్పెక్టర్ టి మురళి జిల్లా ఎస్పీకి గౌరవ వందనాన్ని సమర్పించి ఏడు ప్లాటూన్ లతో కూడిన పరేడ్లో విడతల వారీగా ప్రత్యేక గౌరవ వందన సమర్పించారు. తదుపరి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. పరేడ్ వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని సూచిస్తూ, సిబ్బంది విధులలో చెడు వ్యసనాలను సేవించకుండా ఉండాలని సూచించారు. పోలీసు వ్యవస్థకు క్రమశిక్షణ తప్పనిసరి క్రమశిక్షణ ఉల్లంఘన జరిగితే శాఖపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. సిబ్బంది చేసిన పరేడ్ మరింత ఉత్సాహంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ఇతరుల ఇతర వ్యక్తులకు తెలియని వ్యక్తులకు పూచికత్తులు షూరిటీ, ఇవ్వకుండా ఉండాలని తెలిపారు. 50 ఏళ్లు పైబడిన సిబ్బందికి ప్రత్యేకంగా పరేడ్కు బదులు యోగ శిక్షణను అందించడం జరిగింది. పరేడ్లో భాగంగా సిబ్బంది అందరికీ ఆయుధాలపై మరియు వాటి వినియోగంపై, ట్రాఫిక్ సిబ్బందికి సిగ్నల్స్ పై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, సిహెచ్ కరుణాకర్, కే ఫణి ధర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు టి మురళి, బి శ్రీపాల్, ఎన్ చంద్రశేఖర్, ఎస్ఐ మావల వి విష్ణువర్ధన్, రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలల ఆహారం నిల్వచేసుకోండి



**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త వాతావరణ నెలకొంది కశ్మీర్ వివాదాన్ని పూర్తిగా రూపు మాపాలంటే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు సూచనలు వినిపిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో ఆహారం నిల్వ చేసుకోవాలంటూ స్థానికులను పీఓకే యంత్రాంగం అప్రమత్తం చేసింది.
రెండు నెలలకు సరిపడా ఆహారాన్ని నిల్వ చేసుకోవాలని వాస్తవాధీన రేఖకు సమీపంలో ఉన్న 13 నియోజకవర్గాల ప్రజలకు సూచనలు చేశాం, అని చౌధ్రీ అన్వర్ ఉల్‌హక్ స్థానిక అసెంబ్లీలో వెల్లడించారు. అలాగే స్థానిక ప్రభుత్వం రూ.100 కోట్లతో ఎమర్జెన్సీ ఫండ్‌ను ఏర్పాటు చేసింది. ఆహారం, ఔషధాలు, ఇతర కనీస అవసరాల సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకునేందుకు ఈ మొత్తాన్ని కేటాయించినట్లు ఉల్‌హక్ తెలిపారు. పహల్గాం ఘటన పాక్ పై భారత్ ఫైనాన్షియల్ స్ట్రైక్స్, స్వాతంత్య్రం సిద్ధించిన తొలినాళ్లలోనే దొంగ దెబ్బతో పీఓకేను తన నియంత్రణలోకి తీసుకున్న పాకిస్థాన్- ఆ ప్రాంత అభివృద్ధిని గాలి కొదిలేసింది. ఇండియాపై విద్రోహచర్యలకు పాల్పడేందుకు ఉపయోగపడే ప్రదేశంగానే పీఓకేను పాక్ చూస్తోంది. పీఓకే ప్రధానమంత్రి పీఠం అధిరోహించినవారు ఇస్లామాబాద్ సర్కారు చేతుల్లో కీలు బొమ్మగానే మిగిలిపోతున్నారు. ఫలితంగా స్థానికుల హక్కులకు రక్షణ కరవవుతోంది. దివాళ అంచున ఉన్న పాకిస్థాన్‌ను స్థానిక తిరుగుబాట్లు, వరుస ఉగ్రదాడులు
ఉక్కిరిబిక్కిరి
చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో అక్కడ భారత్ అనుకూలవాదం వినిపిస్తోంది. కాగా, భారత సంతతికి చెందిన బ్రిటిష్ ఎంపీ లార్డ్ మేఘనాథ్ ఇటీవల మాట్లాడుతూ.. కశ్మీర్ వివాదాన్ని పూర్తిగా రూపుమాపాలంటే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని భారత ప్రభుత్వానికి సూచించారు. అదొక్కటే అన్ని సమస్యలకు పరిష్కారమన్నారు. ఉగ్రవాదులను శిక్షించడానికి, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే.. భారత్ కఠినంగా జవాబివ్వాలని కోరారు. పహల్గాంలో పర్యాటకులపై జరిగిన దాడి చాలా క్రూరమైనదని ఆవేదన వ్యక్తంచేశారు. కశ్మీర్ వివాదంలో ఈ ఘటనే చివరిది కావాలని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని విశ్వాసం వ్యక్తంచేశారు.

# పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



యువత సన్మార్గంలో నడవాలి గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం చేసుకోవద్దు, సరదా ఎంజాయ్ అనుకుంటే జీవితం దుర్భరమవుతుంది, తల్లిదండ్రులు కూడా పిల్లలు ఏం చేస్తున్నారు వారి ప్రవర్తనలో ఏమైనా మార్పులు ఉన్నాయా అని గమనిస్తూ ఉండాలి ఏదైనా ఇబ్బంది కరమైన మార్పులు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.
రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి మోహన్ మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి. ఆశ, భయము, మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి, బ్యాంకు అధికారులు అని ఫోన్ చేస్తే నమ్మవద్దు, అకౌంట్ డీటెయిల్స్ పర్సనల్ డీటెయిల్స్ గుర్తు తెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దు, ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ఎస్సై అభిలాష్ తెలిపారు. మంత్రాలు తంత్రాలు అంటూ మూఢ నమ్మకాలు నమ్మవద్దని, మూఢ నమ్మకాలు నమ్మి ఒకరిపై ఒకరు దాడులు చేసుకొని శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని సూచించారు. గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు గురించి గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు సీసీ కెమెరాలు 24 గంటలపాటు ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీని ఇస్తాయని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు,
ఆన్లైన్ గేమ్స్ ఆడి మీరు మీ కుటుంబాలను రోడ్డున పడి వేయవద్దుమూఢనమ్మకాలు, చేత బడులు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సామాజిక రుక్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు శంకర్ బాబు, సౌమ్య, భాస్కర్, అరుణ నాటకం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో ప్రజలు ప్రజాప్రతినిధులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోడౌన్లలో మగ్గుతున్న 25 వేల కోట్ల ఎర్రచందనం







**టెండర్లను తెలివిగా అడ్డుకుంటున్న స్మగ్లర్లు**

**హనీ ట్రాప్ తో అధికారులకు వల**

**ఇన్ ఫార్మర్ల పేరుతో అధికారులకు కుచ్చుటోపి**

**ప్రభుత్వ నిర్లక్ష్యం... యధావిధిగా స్మగ్లింగ్....**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్లోని శేషాచలం అడవులలో మాత్రమే లభించే అరుదైన బంగారం లాంటి సంపద ఎర్రచందనం. ఈ ఎర్రచందనం స్మగ్లింగ్ అరికట్టడానికి గతంలో ఎన్నో చర్యలు తీసుకున్నప్పటికీ, స్మగ్లర్లను అడ్డుకునేందుకు వెళ్లిన అటవీ సిబ్బంది సైతం ప్రాణాలు పోగొట్టుకున్నప్పటికీ, రాజకీయ రాబందుల ముందు అధికారుల నిజాయితీ నీరుగారిపోయింది. గత వైసిపి ప్రభుత్వం లో అయితే ఏకంగా మంత్రి స్థాయిలోని పెద్దలే ఎర్రచందనాన్ని చక్కగా ఎల్లలు దాటించారు. ఆయన అనుచరులే ఉన్నతాధికారులకు రకరకాల పరిస్థితులను సృష్టించి, ఓ రకంగా దృష్టి మరల్చడానికి ఉన్నతాధికారులనే హనీ ట్రాప్ లో పెట్టేసారు. ఈ పరిస్థితి నుంచి బయటపడడానికి ఉన్నతాధికారులకే తల ప్రాణం తోకకు వచ్చింది. ప్రభుత్వం కూడా ఉన్నతాధికారుల నిజాయితీనే శంకించే విధంగా మాయలో పెట్టేసిన స్మగ్లర్లు తమంతట తాముగా తమ స్మగ్లింగ్ పనిని సాఫీగా జరిగేలా చేసుకున్నారు. ఇక చివరికి ఎంత నిజాయితీగా పనిచేసినా... ప్రభుత్వం వైపు నుండి సరైన సపోర్టు.. భద్రత లేని పరిస్థితుల్లో ఉన్నతాధికారులు స్థానికంగా ఉన్న పరిస్థితులకు అనుగుణంగా మారిపోయారు. స్మగ్లర్లను పట్టుకోవడానికి వాళ్లలోనే ఉన్న స్మగ్లర్లను ఇన్ ఫార్మర్లుగా మార్చుకొని బండి లాగించే పనిలో పడ్డారు. దీంతో స్మగ్లర్ల పని కూడా మరింత సులువుగా తయారయింది. అధికారుల దృష్టిలో తాము ఇన్ ఫార్మర్లము అని చెప్పుకుంటూ స్మగ్లర్ల వైపు నుండి తమకు కావలసిన సరుకుని ఎల్లలు దాటిస్తూ, 10 లారీలు బయటకు వెళితే ఒక లారీని ఉన్నతాధికారులకు పట్టిస్తూ, తెలివైన స్మగ్లింగ్ చేసే విధానాన్ని అనుసరిస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రస్తుతం ప్రధానమైన ఎర్రచందనం స్మగ్లర్లు లో నలుగురు పేర్లు ప్రముఖంగా వినబడుతుంది.
వారి వద్ద అనుచరులుగా ఎక్కువగా వైసిపి తో అంట కాగుతున్న నేతలే ఎర్రచందనాన్ని ఎల్లలు దాటిస్తున్నారని అధికారుల వద్ద ఉన్న సమాచారం. 2019కి మునుపు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం కూడా ఎర్రచందనం స్మగ్లింగ్ అడ్డుకట్ట వేయడానికి ఎన్నో కఠినమైన చర్యలు తీసుకుంది. అటు తరువాత వైసిపి ప్రభుత్వం దీన్ని పూర్తిగా నీరుగార్చింది. మళ్లీ ఇప్పుడు పరిస్థితి యథా విధంగా కొనసాగుతోంది. ఓ రకంగా చెప్పాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రంలో పెద్దలకు కూడా సత్స సంబంధాలు పెంచుకొని స్మగ్లర్లు ఓరకంగా సమాంతర మాఫియాను నడుపుతున్నారు. అధికార వ్యవస్థ కూడా ఈ మాఫియా సామ్రాజ్యాన్ని చూసి ధైర్యంగా ముందడుగు వేయలేని పరిస్థితిలో ఉంది. ఇక అసలు విషయానికి వస్తే... రాష్ట్ర ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయలు ఆదాయం చేకూరే అవకాశం ఉన్న ఎర్రచందనం టెండర్ల ప్రక్రియను స్మగ్లర్లు తెలివిగా అడ్డుకుంటున్నారు. అసలు ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్లో ఎర్రచందనానికి డిమాండే లేదని తప్పుడు కథనాన్ని పరిస్థితులను సృష్టించి, టెండర్లు పెడితే ఎవరు పాల్గొనకుండా అంతర్గతంగా అందరినీ నిరోధించి, అసలు డిమాండ్ లేదని ప్రభుత్వం నమ్మేలాగా పరిస్థితిని సృష్టిస్తున్నారు. ఈ పరిస్థితిని అధిగమించాలంటే ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికతో ముందడుగు వేయాల్సి ఉంది. ఆంధ్ర ప్రదేశ్ లో వేల టన్నుల ఎర్రచందనం నిల్వలు ప్రభుత్వ గోడౌన్లలో మగ్గిపోతున్నాయి. అమ్మితే వేల కోట్ల సంపద అది. రాష్ట్రానికి ఆర్థికంగా ఊతాన్నిచ్చే బంగారు నిధి లాంటిది. ఆ ఎర్ర చందనం నిల్వలను కరిగించి మనీలా మార్చితే.... కేంద్రం చుట్టూనో, బ్యాంకుల చుట్టూనో తిరగాల్సిన పనిలేకుండానే రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టులను పరుగులు పెట్టించొచ్చు. కానీ అది జరగట్లేదు. అందుకు కారణం రియల్ పుష్పాలేనట. పుష్ప సినిమాలో ఈ ఎర్రచందనం స్మగ్లర్ల గురించి ఒక కోణమే చూపించారు. రెండో కోణాన్ని ఈ కథనంలో తెలుసుకోవచ్చు. డైరెక్టర్ సుకుమార్ అయితే పుష్ప 3 చిత్రాన్ని నిర్మించుకోవచ్చు. శ్రీ మహా విష్ణువు కొలువైన శేషాచలం అడవుల్లో దాగిన బంగారు నిధి ఎర్రచందనం! ప్రపంచంలో ఎక్కడా లేని ఈ అరుదైన కలపకు అంతర్జాతీయ మార్కెట్‌లో క్రేజ్ అంతా ఇంతా కాదు. ఒక్క టన్ను రెడ్ శాండిల్ ధర 2నుండి 3 కోట్లుంటుంది! చైనా, జపాన్‌లలో ఈ ఎర్రచందనంలో లగ్జరీ ఫర్నిచర్, సంగీత వాయిద్యాలు, ఔషధాలు తయారవుతాయి. చైనాలో అయితే కొత్త జంటకు ఎర్ర చందనంతో తయారుచేసిన అత్యంత విలువైన వస్తువులు కానుకగా ఇవ్వడం సాంప్రదాయమైన ఆనవాయితీ. దానికోసం వాళ్లు మన ఎర్ర బంగారాన్ని ఎంతైనా సరే పెట్టి కొనడానికి ఎగబడతారు. కానీ, ఈ సంపద రాష్ట్ర ఖజానాకు చేరకుండా స్మగ్లర్లు దోచుకుంటున్నారు.
పుష్ప' సిరీస్‌లో అల్లు అర్జున్ లాంటి క్యారెక్టర్‌లు ఎర్రచందనం స్మగ్లింగ్‌ను బాగా హైలైట్ చేశాయి. పుష్ప పుణ్యమా అని... అడవుల్లో చెట్లు నరకడం దగ్గర నుండి షిప్పుల్లో దేశం దాటించే దాకా ఆ సినిమా చూసిన అందరికీ ఒక క్లారిటీ అయితే వచ్చేసింది. అయితే రియల్ లైఫ్‌లో స్మగ్లర్లు ఆడే ఈ డ్రామా మరింత థ్రిల్లింగా ఉంటుంది. రియల్ పుష్పా రాజ్‌లు నడిపించే దందాలో ఎవ్వరికీ తెలియని మరో కోణం దాగిఉంది. పోలీసుల కళు ్లగప్పి స్మగ్లింగ్ చేయడమే కాదు... ఒకవేళ పోలీసులకు సరుకు పట్టుబడినా సరే.. మార్కెట్‌లో తమ ఆధిపత్యమే కొనసాగేలా చేయగల స్కిల్ ఈ రియల్ పుష్పాలది. అందుకు నిదర్శనమే కథనం. ప్రస్తుతం ఉన్న సమాచారం మేరకు తిరుపతి గోడౌన్లలో 950 టన్నుల ఎర్రచందనం నిల్వలున్నాయి. దీని విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో 20 నుండి 25 వేల కోట్లు!
ఈ డబ్బుతో అమరావతి రాజధాని నిర్మాణం సాఫీగా సాగిపోతుంది. పోలవరం ప్రాజెక్టు పరుగులు పెడుతుంది. కానీ, ఈ నిల్వలు వేలం వేయాలంటే స్మగ్లర్లు అడ్డుపడుతున్నారు. టెండర్ పిలిచినా, గోడౌన్లలోని సరకు అమ్ముడుపోకుండా.. రాజకీయ ఒత్తిళ్లు, అవినీతి నీలి నీడలు అడ్డుకుంటున్నాయని సమాచారం. ఎందుకంటే స్మగ్లర్లు కేంద్రం నుంచి రాష్ట్రం వరకు కూడా తమ బలాన్ని విస్తరించారు. రెడ్ శాండిల్ టాస్క్ ఫోర్స్ ఎంత వేటాడి పట్టుకుంటున్నా, స్మగ్లింగ్ ఆగడం లేదు. శేషాచలంలో రోజూ ఎక్కడో ఒకచోట కొత్త స్మగ్లింగ్ కేసు బయటపడుతోంది
. 'పుష్ప' సినిమాలో స్మగ్లర్లు పాల లారీలు, కూరగాయల ట్రక్కుల్లో రెడ్ శాండిల్‌ను తరలించే సీన్లు చూశాం. రియల్‌గానూ అంతకు మించిన టెక్నిక్స్ వాడుతున్నారు ఈ దొంగనా పుష్పాలు... అంబులెన్స్‌లు, రైస్ బ్యాగ్‌లు, కంటైనర్‌లలో దాచిపెట్టి రెడ్ శాండిల్‌ను విదేశాలకు చేరుస్తున్నారు. రోజుకో కొత్త ప్లాన్‌తో పోలీసులకు చుక్కలు చూపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్నా, స్మగ్లర్లు ఒక అడుగు ముందే ఉంటున్నారు. ఈ స్మగ్లింగ్ గేమ్‌లో కింగ్ పింగ్స్ ఎవరు? పొలిటికల్‌గా వారికి మద్ధతు ఎక్కడ నుండి వస్తోంది? వంటి ప్రశ్నలు రాష్ట్రాన్ని కుదిపేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రెడ్ శాండిల్ టాస్క్ ఫోర్స్ అధికారులు ఓ పరిష్కారం సూచిస్తున్నారు. అదేంటంటే... ఒక్కసారిగా 1000 టన్నుల ఎర్రచందనాన్ని గ్లోబల్ మార్కెట్‌లో వేలం
వేయాలి! ప్రభుత్వాల నుండే నేరుగా ఎంత కావాలన్నా ఎర్రచందనం కొనుక్కునే మార్గాలుంటే.. ఇక స్మగ్లర్లపై ఆధారపడాల్సి అవసరం చైనా, జపాన్ దేశాల వారికి ఉండదు. ఇలా చేస్తే స్మగ్లర్ల మార్కెట్ కుప్పకూలుతుంది. ఒక్క టెండర్‌తో రాష్ట్ర ఖజానాకు వేల కోట్లు వచ్చి పడతాయి. కానీ, ఈ టెండర్లను ఎందుకు ముందుకు తీసుకెళ్లలేకపోతున్నారు? స్మగ్లర్ల లాబీ రాష్ట్రం నుంచి ఢిల్లీ వరకు వ్యాపించిందా? అన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయ్. ఇలా టన్నుల కొద్దీ ఎర్ర చందనం నిల్వలు గోడౌన్లలో మగ్గుతుంటే, స్మగ్లర్లు మాత్రం కోట్లు కొల్లగొడుతున్నారు. ఈ ఎర్రచందనం సంపదను రాష్ట్రం కాపాడుకోవాలంటే, స్మగ్లర్ల ఆటకట్టించాలి. సర్కార్ ధైర్యంగా తీసుకునే ఒకే ఒక్క నిర్ణయం... గ్లోబల్ టెండర్...రాష్ట్ర భవిష్యత్తును మార్చేయగలదు. లేదంటే, గోడౌన్లలో దాచి ఉంచిన వేల కోట్ల ఎర్రచందనం సంపద స్మగ్లర్ల చేతిలోనే ఆవిరయ్యే ప్రమాదముంది.

# తప్పుడు ధ్రువపత్రాలతో 8 లక్షలు రూపాయలు రుణం పొందిన కేసులో భార్యాభర్త అరెస్టు

**ఇద్దరికీ 14 రోజుల రిమాండ్ విధించిన బద్వేల్ కోర్టు**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**





2023 వ సంవత్సరం అక్టోబర్ నెలలో బద్వేల్ నియోజకవర్గం బి కోడూరు మండలం మున్నెల్లి పంచాయతీ, గోవిందాయపల్లె హైస్కూల్ కు చెందిన సర్వేనెంబర్ 755 లోని 4.27 ఎకరాల భూమిని అక్రమంగా తమ పేరిట పాసుబుక్కుల్లో ఎక్కించుకొని రెవెన్యూ వారి ద్వారా ఆన్లైన్ లో ఎక్కించుకొని సదరు తప్పుడు ధ్రువపత్రాల ఆధారంగా బి. కోడూరు సొసైటీ బ్యాంకులో 8 లక్షల రూపాయల రుణం తీసుకున్న విషయమై, ఈ సంవత్సరం అనగా ఫిబ్రవరి 4వ తేదీన అప్పటి బి.కోడూరు తాసిల్దారు మధు నాయక్ బి.కోడూరు మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన కొండ వెంకటసుబ్బమ్మపై ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి, సమగ్రంగా విచారించి, పాస్ పుస్తకాలను టైటిల్ డీడ్ ను ఫోర్జరీ చేసి రెవెన్యూ వారి ఆన్లైన్ నమోదు చేసుకుని సదరు ఫోర్జరీ పత్రాలను సొసైటీ బ్యాంకులో తనఖా పెట్టి 2024 సం., మార్చి నెలలో ఎనిమిది లక్షలు రుణము తీసుకున్న విషయం నిర్ధారణ కావడంతో అందుకు పాల్పడిన బి.కోడూరు మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన కొండ వెంకటసుబ్బమ్మ ఆమె భర్త వెంకటసుబ్బారెడ్డి లను వారి ఇంటి వద్ద అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం బద్వేలు కోర్టులో హాజరు పరచగా, కోర్టు వారు ఇద్దరికీ 14 రోజుల రిమాండు విధించిన

# లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసిన

**హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



హిమాయత్ నగర్ ఆదర్శ బస్తీలో అనంతరం నారాయణ గూడ గాంధీ కుటీర్ వద్ద సన్న బియ్యం లబ్ధిదారుడు ఇంట్లో భోజనం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్, మేయర్ గద్వాల విజయ లక్ష్మీ , కలెక్టర్ అనుదీప్ దురశెట్టి, కార్పొరేటర్లు మహా లక్ష్మి,విజయారెడ్డి. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. భారతదేశంలో మొదటి సారి ధనవంతుడు పేదవాడు అనే తేడా లేకుండా సన్న బియ్యం తినాలని తెలంగాణ ప్రభుత్వం ఉగాది పండగ నుండి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించింది. హైదరాబాద్ లో ఎన్నికల కోడ్ వల్ల సన్న బియ్యం పంపిణీ చేయలేక పోయింది. ఈ నెల ఒకటో తేదీ నుండి 653 రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించింది. సన్న బియ్యం కార్యక్రమంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఈ బియ్యం పంపిణీ చేస్తున్నాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాం
10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇవ్వలేరు మార్పులు చేయలేదు,
తెలంగాణ ప్రభుత్వం కుల గణన సర్వే, ప్రజా వాణి అప్లికేషన్ , రెగ్యులర్ గా ఎమ్మార్వో ఆఫీస్ ల నుండి వచ్చిన అప్లికేషన్ ల ద్వారా రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ జరుగుతుంది.
ఇది చారిత్రాత్మక నిర్ణయం బయట 60 రూపాయలకు కేజీ బియ్యం ఉన్నాయి
ఈ పథకం ఎంతగానో ఉపయోగపడనుంది.
తెలంగాణ ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 కి గ్యాస్,సన్న వడ్లకు 500 బోనస్,60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం
హైదరాబాద్ సమగ్ర అభివృద్ధిపై ముందుకు వెళ్తాం
హైదరాబాద్ ప్రజలు ఈ సన్న బియ్యం పథకాన్ని ఉపయోగించుకొని ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించగలరు.
ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు,
యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం.
నారాయణ గూడ గాంధీ కుటీర్ వద్ద సన్న బియ్యం లబ్ధిదారుడు ఇంట్లో స్థానిక ఎమ్మెల్యే, మేయర్, కార్పొరేటర్లు అధికారులతో కలిసి భోజనం చేయడం జరిగింది.
సన్న బియ్యం లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# సైకాలజీ ఉచిత స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



మాజీ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో రూపొందించిన సైకాలజీ స్టడీ మెటీరియల్ ను శనివారం ఉదయం యుటిఎఫ్ భవన్లో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ రాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ త్వరలో జరగబోవు డీఎస్సీ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని తక్కువ సమయంలో సైకాలజీ సబ్జెక్టును పూర్తిగా అవగాహన చేసుకునే విధంగా డీఎస్సీ అభ్యర్థులకు కొరకు మాజీ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు గారు రూపొందించడం జరిగిందని తెలిపారు. కృష్ణ గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా 14 సంవత్సరాల పాటు పని చేయడంతో పాటు ఎంతోమంది ఉద్యోగాస్తులకు శిక్షణ ఇచ్చి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన వ్యక్తి కె ఎస్ లక్ష్మణరావు అని తెలిపారు. ఈయన నిరంతరం పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు కెరీర్ గైడెన్స్ అందిస్తుంటారని తెలిపారు. లక్ష్మణరావు గారి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన అనేకమంది ఉద్యోగాలను పొందడంతో పాటు సామాజిక సేవలో భాగస్వాములయ్యారని తెలిపారు. ప్రస్తుతం డీఎస్సీ కి తక్కువ సమయం ఉన్నందువన సైకాలజీలో ఎక్కువ మార్కులు పొందడానికి ముఖ్యమైన అంశాలను పొందుపరుస్తూ చాలా సులభంగా అర్థమయ్యే విధంగా మెటీరియల్ తయారు చేయడం జరిగిందని తెలిపారు. ఈ మెటీరియల్ డీఎస్సీ అభ్యర్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కావలసినవారు యూటీఎఫ్ కడప జిల్లా శాఖను సంప్రదించి పొందగలరని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శులు సివి రమణ, ఏజాస్ అహ్మద్ ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్ జిల్లా కార్యవర్గ సభ్యులు గోపీనాథ్, కేదార్నాథ్, నాగిరెడ్డి, ప్రకాష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి పేపర్ లో రాసిన ఆర్టికల్ ఏది కరెక్టు ఏది తప్పో సమాధానం చెప్పాలి అంటూ సాక్షి నీ ప్రశ్నించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఫిబ్రవరి 3 తారీకు రాసిన ఆర్టికల్ సరైనదా, లేక ఏప్రిల్ 30వ తారీకు రాసిన ఆర్టికల్ సరైనదో సాక్షి సమాధానం చెప్పాలంటు ప్రశ్నించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...అసలు అహోబిలంలో ఇందిరమ్మ కాలనీ పేరుతో డబ్బులు దోచుకున్నది వైసీపీ నాయకులు....అహోబిలంలో రికార్డెడ్ గా ఇందిరమ్మ కాలనీ లేదు ఆ కాలనీ పేరు మీద దొంగ పట్టాలు అమ్ముకొని డబ్బులు దోచుకున్నది వైసిపి నాయకులు మళ్లీ ఈరోజు అక్రమ కట్టడాలని సాక్షిలో ఆర్టికల్ రాశారు...అహోబిలం మా సొంతమని చెప్పుకునే గంగుల కుటుంబం 2006 నుంచి అక్కడ జరిగిన అక్రమాలు వారికి కనపడలేదా....గంగుల ప్రతాపరెడ్డికి, ప్రభాకర్ రెడ్డి కి మధ్య ఏదో విభేదాలు జరుగుతూ అహోబిలాన్ని అడ్డం పెట్టుకొని అడ్డమైన వార్తలు రాస్తుంది ఈ సాక్షి....అక్రమ కట్టడాలు కట్టారని సాక్షిని రాస్తుంది అదే అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుంటే బి టాక్స్ వసూలు చేస్తారని మళ్ళీ సాక్షి రాస్తుంది ఏది కరెక్ట్ అనేది సాక్షి తేల్చాలి అని సాక్షి పేపర్ కు సవాలు వదిలిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గారు....అహోబిలంలో అక్రమంగా లాడ్జీలు నిర్మించారని సాక్షిలో రాసిన ఆర్టికల్ కు అధికారులే స్పందించి అనుమతులు లేని వాటికి నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటున్నారు..అధికారులు చర్యలు తీసుకుంటే దానికి బి టాక్స్ వసూలు చేస్తున్నారని ఎలా రాస్తారు అని సాక్షిని ప్రశ్నించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...2006 నుండి గ్రామ పంచాయతీకి సంబంధించిన సర్పంచ్ గంగుల కుటుంబానికి చెందిన వారే కొనసాగుతున్నారు మరి అప్పటి నుంచి అక్రమంగా నిర్మిస్తుంటే ఏం చేస్తున్నారు వారికి మీరే అనుమతులు ఇచ్చి మళ్లీ ఇప్పుడు అక్రమంగా నిర్మించారని మీరే సాక్షిలో వార్తలు రాయడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు. ...మా నోటీస్ కు వచ్చిన వెంటనే అనుమతులు లేని వాటిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆర్డీవో గారి సమక్షంలోనే రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసుకొని చెప్పడమైనది..అధికారులు చర్యలు తీసుకుని అనుమతులు లేని వాటికి నోటీసులు ఇచ్చి స్పందించిన వారిపైన చర్యలు తీసుకోవడం జరిగింది...అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటే వాటికి బి టాక్స్ వసూలు చేస్తున్నారని సాక్షి పేపర్లో ఎలా రాస్తారు అని ప్రశ్నించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గారు....చర్చకు నేను సిద్ధం

అక్రమాలకు పాల్పడ్డమని నిరూపిస్తే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా నిరూపించలేక పోతే మీరేం చేస్తారో సమాధానం చెప్పాలి అని సాక్షిని ప్రశ్నించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...

# పేదల స్థలాలు ధనవంతునికి ధారధత్తం

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



శిరివెళ్ల తాసిల్దార్ కార్యాలయంలో భారీగా చేతులు మారినట్లు సమాచారం. 2004లో ఇచ్చిన ఇంటి స్థలాలను సిరివెళ్ల తాసిల్దార్ రద్దుచేసి వందల కోట్ల అధిపతికి స్వాధీనం చేస్తున్నట్టు సమాచారం సిరివెళ్ల మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామ పరిధిలో గల ఒక సర్వే నెంబర్ లో 2004లో అప్పటి ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేసింది గ్రామానికి దూరంగా స్థలాలు ఇవ్వడంతో కొందరు నివాసాలు ఏర్పాటు చేసుకోలేకపోయారు నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారికి అనుకూలంగా ఉన్నటువంటి ఆ ప్రభుత్వ స్థలాలు రద్దుచేసి ప్రముఖ కాంట్రాక్టర్ వ్యాపారవేత్త ధనవంతులు అయినటువంటి వ్యక్తికి ధారధక్తం చేసినట్లు ఇటీవల మార్చుతున్న రికార్డులు స్పష్టం చేస్తున్నాయి బోయలకుంట్ల వీఆర్వో మరొక పక్క గ్రామ విఆర్ఓ సిరివెళ్ల తాసిల్దార్ కలిసి ఈ తత్కాంగం జరిపినట్లు రెవెన్యూ రికార్డుల మార్పు చేర్పుల కోసం వస్తున్న అర్జీలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రభుత్వ పేదల ఇళ్ల పట్టాలను రద్దుపరిచి ధనవంతునికి దార రక్తం చేసిన సందర్భంగా సుమారు పెద్ద మొత్తంలో సిరివెళ్ల తాసిల్దార్ కార్యాలయంలో ముగ్గురు వాటాలుగా పంచుకున్నట్లు పలువురు అనుమానం వ్యక్తం చేస్తూ చర్చించుకుంటున్నారు ఈ సమాచారం ని రాష్ట్ర ప్రభుత్వం లోతుగా దర్యాప్తు చేసి పేదలకు చెందాల్సిన ప్రభుత్వ భూములను పెదలకే చెందేలా తగిన చర్యలు తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు.

# ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

**రాయచోటి, మే 03:(ఉదయం ప్రతినిధి)**



ప్రజల అభ్యున్నతి" కోసమే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రామాపురం మండలం, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ. గతంలో ప్రజల సమస్యల పరిష్కారానికి నోచుకోక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అధికారులు ప్రజాప్రతినిధులు పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులు, మంత్రులు ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. దీంతో ప్రజలు ఎటువంటి సమస్యలు లేకుండా సంతోషంగా ఉన్నారని రాబోయే రోజులలో ప్రజల సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు ఈ సందర్భంగా మంత్రివర్యులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలు స్వీకరించి వాటిని అక్కడికక్కడే పరిశీలించడం జరిగింది. రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం రామాపురం మండలంలో జరుగుతున్న మహాభారతంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి ద్రౌపతి, కృష్ణుడు పాండవులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ. రామాపురంలో జరుగుతున్న మహాభారతానికి రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యలో హాజరు కావడం జరిగిందని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయాలని మహాభారతం కమిటీ సభ్యులకు సూచించారు.

ముఖ్యంగా ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మహిళలు, వృద్ధులు, చిన్నారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమేష్ రెడ్డి తమ మనువడు సాకేత్ రెడ్డి జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. రాయచోటి మండలం, గొర్లముదివీడు హరిజనవాడలో నీటి సమస్య ఉందని ఆ గ్రామ ప్రజలు శనివారం స్టేట్ గెస్ట్ హౌస్ నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కలిసి తమ సమస్యలు తెలిపారు.

దీంతో మంత్రివర్యులు వెంటనే స్పందించి గొర్లముదివీడు హరిజనవాడలో నూతన బోరు వేసి గ్రామంలో శాశ్వత నీటి సమస్య పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఫోన్ చేసి తెలిపారు.

దీంతో గొర్లముదివీడు హరిజనవాడ ప్రజలు మంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రాయచోటి నియోజకవర్గంలోని ఆరు మండలాలలో ఎక్కడైనా నీటి సమస్య ఉన్నట్లయితే వెంటనే తమకు తెలియజేసి పరిష్కరించుకోవచ్చునన్నారు. ప్రస్తుతం నీటి సమస్య ఉన్న ప్రతి గ్రామంలో నూతన బోర్లు వేసి నీటి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం రామాపురంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమేష్ రెడ్డి మనమడు సాకేత్ రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమేష్ రెడ్డి మంత్రివర్యులకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం రామాపురం మండలం పర్యటన సందర్భంగా టిడిపి సీనియర్ నాయకుడు బంకు రామిరెడ్డిని మంత్రివర్యులు ఆయన ఇంటికి వెళ్లి ఆత్మీయంగా పలకరించి ఆయన యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. దీంతో టీడీపీ సీనియర్ నాయకులు బంకు రామిరెడ్డి పలు అంశాల గురించి మంత్రివర్యులకు వివరించారు.

మంత్రివర్యులు ప్రత్యేకంగా బంకు రామిరెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పలకరించడంతో బంకు రామిరెడ్డి మంత్రివర్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రామాపురం మండల ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

# పంట నష్ట పరిహార రైతుల జాబితా ప్రదర్శన

**మద్దికేర:ఉదయం న్యూస్:**



మద్దికేర మండల పరిధిలోని గల రైతుల రబీ పంటనష్ట పరిహార జాబితాను వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాలలోని అన్ని రైతు సేవా కేంద్రాల యందు శనివారం రోజున ప్రదర్శించారు. 2024 రబీ సీజన్ కు సంబంధించి మద్దికేర మండలాన్ని కరువు మండలంగా ప్రభుత్వం గుర్తించింది. శనగ మరియు జొన్న పంటలు వేసి పంట నమోదు చేసుకున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంట నష్ట పరిహారాన్ని అందజేయనుంది. పంట నష్ట పరిహారానికి సంబంధించి సామాజిక తనిఖీ నిమిత్తం మండల పరిధిలోని గల అన్ని రైతు సేవా కేంద్రాల యందు వ్యవసాయ శాఖ అధికారులు జాబితాలో ప్రదర్శించారు. ఈ జాబితా యందు రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే తమ పరిధిలోని గల వ్యవసాయ శాఖ అధికారులు సంప్రదించి సమస్యలను పరిష్కారం చేసుకోవాలని మద్దికేర మండల వ్యవసాయ అధికారి రవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో బాలవర్ధిరాజు,వ్యవసాయ శాఖ అధికారులు ఇంద్రజ,మాధవి లత, వ్యవసాయ సహాయకులు జాకీర్ హుస్సేన్,రాణి,ఆనంద్,కవిత మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధి అవకాశాలకై యువత ఉద్యమించాలి

**ఉదయం న్యూస్ :దేవనకొండ మే 3**



నేడు దేశవ్యాప్తంగా యువత అనేక సవాళ్లను ఎదుర్కొంటుందని ప్రధానంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని తద్వారా ఉద్యోగ , ఉపాధి అవకాశాల సాధన కోసం యువత ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఉందని సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసారావు, ఏఐవైఎఫ్ మాజీ మండల కార్యదర్శి బి.ఎస్ అబ్బాస్ లు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 66వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవనకొండ మండల కేంద్రం నందు గల సిపిఐ కార్యాలయం ముందు ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు బి. రవికుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ముందుగా ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ పతాకాన్ని ఏఐవైఎఫ్ మాజీ మండల కార్యదర్శి బి. ఎస్. అబ్బాస్ గారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... దేశ భవిష్యత్తును నిర్మించాలన్న నవీన భారతాన్ని నిర్మించాలన్నా అది యువతతోనే సాధ్యమవుతుందని వారన్నారు. విద్యా వైద్యం ఉపాధి హక్కుల సాధన కోసం దేశంలోని కోట్లాదిమంది యువత పక్షాన నిలబడి పోరాడుతున్న ఏకైక సంఘం ఏఐవైఎఫ్ మాత్రమేనన్నారు. కేంద్రంలో 11 ఏళ్ల క్రితం అధికారాన్ని కైవసం చేసుకునే ముందు అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలు ఎంతవరకు నిలబెట్టుకున్నారనేది యువత గ్రహించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి యువజన వ్యతిరేక విధానాలపై పోరాటాలు కొనసాగించాలని వారు తెలిపారు. సమగ్ర యువజన విధానం ద్వారా నిర్దిష్టమైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు యువతకు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు, యువజన సంఘం నాయకులు శేఖర్, భాస్కర్, తహ, పరమేష్, విజయ్, రాజశేఖర్, సురేంద్ర, నాగరాజు, రఫీ, విజయ్, షబ్బీర్, దొరబాబు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించిన అరకు పోలీసులు



**)అరకులోయ ఉదయం న్యూస్)**

అరకులోయ లో అరకు సీఐ ఎల్ .హిమగిరి అరకు ఎస్సై జి .గోపాల్ రావు రోడ్డు రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించారు, అరకు లోయ ఎమ్మార్వో .ప్రసాద్ పంచాయితీ రాజ్ డిపార్ట్మెంట్ రోడ్డు హైవే ,ఆర్ఎంబి అధికారులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా సీఐ హిమగిరీ మాట్లాడుతూ వాహనదారులు అందరూ మోటార్ వెహికల్స్ రూల్స్ (MV)ను పాటించాలని, ఘాట్ రోడ్డు లో జాగ్రత్తగా ఉండాలని, పరిమితికి మించి వాహనదరులను వాహనంలో ఎక్కించకూడదని ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలియజేశారు,ఈ సందర్భంగా మోటార్ ఆటో యూనియన్ అధికారులకు కొన్ని సమస్యలు తీసుకొని వచ్చారు, ఆ యొక్క సమస్యలు అన్నిటికీ వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చినారు, ఈ యొక్క సదస్సులో మోటర్ ఆటో యూనియన్ వాహన దారులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు రైతుల విలవిల.....

**ఉదయం న్యూస్ వనపర్తి**



రోడ్డు ఎక్కిన అన్నదాతలు. నాయకుల,అధికారుల నిర్లక్ష్యం వల్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్. రైతులకు అండగా ఉంటామని బి.ఆర్.ఎస్ నాయకుల భరోసా. రాత్రి కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని మార్కెట్ యార్డ్ నందు పరిశీలించి ప్రభుత్వం ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్,పి. రమేష్ గౌడ్,మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,పి.ఏ.సి.ఎస్ అధ్యక్షులు వెంకట్రావ్,రఘువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గత నెల రోజుల క్రితం వచ్చిన ధాన్యాని గన్ని బ్యాగులు లేవని,ట్రాన్స్పోర్ట్ లేదని నేటి వరకు కొనుగోళ్లు చేయకపోవడం వల్ల 30వేల బస్తాలు నీటి పాలు అయినాయని ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని దుయ్యబట్టారు. ఈ యాసంగిలో 75లక్షల బస్తాలు మార్కెట్ యార్డ్ కు వస్తాయని అంచనా ఉన్నా పర్యవేక్షణ లేక రైతులను ఈ ప్రభుత్వం నట్టేట మంచిదని విమర్శించారు. రైతులతో కలసి దాదాపు గంటసేపు రాస్తారోకో చేసి వాహనాలను స్తంభింపజేసి తమ నిరసన తెలిపారు. అక్కడికి చేరుకున్న తహసీల్దార్ తడసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చిన తర్వాత రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్రమంలో నందిమల్ల. అశోక్,గంధం. పరంజ్యోతి,భానుప్రకాష్ రావు,మహేశ్వర్ రెడ్డి,ధర్మా నాయక్,నాగన్న యాదవ్,ఉంగ్లం. తిరుమల్,పిగులాం ఖాదర్ ఖాన్,సూర్యవంశం. గిరి,ఇమ్రాన్, జోహెబ్ హుస్సేన్, సునీల్ వాల్మీకి,చిట్యాల రాము,బాబు నాయక్,పాషా,నారాయణ నాయక్,రైతులు పాల్గొన్నారు.

# బేతంచర్లలో కుక్కల తరిమేయాలంటూ ధర్నా

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**




బేతంచర్ల పట్టణంలోనీ హనుమాన్ నగర్ కాలనీలో శుక్రవారం సాయంత్రం కుక్కల దాడిలో మరణించిన బాధిత కుటుంబ సభ్యులు, కాలనీవాసులు దాదాపుగా 200 మంది నగర పంచాయతీ ఆఫీసును చుట్టూ ముట్టి బేతంచర్ల పట్టణంలో వీధి కుక్కలు ఎక్కువగా ఉన్నాయని వాటిని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా పట్టుకొని దూరంగా వదిలేయాలని ఈ సందర్భంగా నగర పంచాయతీ అధికారాలను డిమాండ్ చేశారు. ఓ ప్రభుత్వ ఉద్యోగి జంతు ప్రేమికుడినట్టు చెప్పుకుంటూ అధికారులకు అడ్డుగా నిలుస్తూ కుక్కలను ఊరి చివర వదలకుండా అడ్డుపడుతున్నారని అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆ బాలుడు తిరిగిరాని లోకానికి వెళ్లాడని దీనికి కారణం ఆ జంతు ప్రేమ ఇప్పుడే అంటూ ప్రధాన అర్వదారిలో కుటుంబ సభ్యులు నినాదాలు చేస్తూ మూడు గంటలపాటు ధర్నా నిర్వహించారు. వెంటనే కుక్కలను ఊరి నుండి తరిమి కొట్టి మిగతా వారిని అయినా రక్షించాలని కోరుతున్నారు.

# ధర్మం గెలవాలి

**ఉదయం న్యూస్ వనపర్తి.**



నేరస్తులకు శిక్ష పడడంలో కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను అభినందించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ఆధర్మంపై ధర్మం గెలవాలి ఎస్పీవనపర్తి మే-02: వనపర్తి జిల్లాలో మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నేరస్తునికి 20 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష మరియు 25 వేలు జరిమానా విధించడంలోనే కాక జిల్లాలోని వివిధ కేసుల్లో నేరస్తులకు శిక్ష పడడంలో కృషిచేసిన ఫోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, టి. శ్రీనివాసచారిని, కోర్టు లైజనింగ్ అధికారి హెడ్ కానిస్టేబుల్ సత్యంను శుక్రవారం రోజు జిల్లా పోలీసుకార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...అనాదిగా అధర్మం పైన ధర్మమే గెలుస్తుంది కాబట్టి నిజాన్ని గెలిపించే బాధ్యత ప్రభుత్వ న్యాయవాదులపై ఉంటుందని ఎస్పీ రావుల గిరిధర్ గుర్తు చేశారు. పోలీసు న్యాయవ్యవస్థలో బాగా పనిచేసిన అధికారులను తప్పక గుర్తిస్తామని తెలిపారు. ప్రభుత్వపరంగా బాధితులకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు అండగా ఉండి వారి తరుపున వాదనలు వినిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే ఉత్సాహంతో జిల్లాలో బాగా కష్టపడి పనిచేసి నేరస్తులకు శిక్ష పడేవిధంగా చూడాలని తెలిపారు.

# రాంపల్లి గ్రామంలో విషాదం

## వరిగడ్డి వాము మీదపడి బాలుడి మృతి.


**తుగ్గలి:ఉదయం న్యూస్:**




తుగ్గలి మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో వరిగడ్డి వాము మీద పడి 14 సంవత్సరాల బాలుడు శనివారం రోజున మృతి చెందాడు. వివరాలలోకి వెళ్ళగా బోయ బుచ్చి సరస్వతి,బోయ బుచ్చి రామాంజినేయులు ఏకైక కుమారుడు బుచ్చి రమేష్ (13) వారి పశువులకు మేత వేసేందుకు వరిగడ్డి వాము దగ్గరికి వెళ్లి వరిగడ్డి వామును తవ్వుతూ ఉండగా అకస్మాత్తుగా వరిగడ్డి వాము ఒక్కసారిగా రమేష్ మీద పడడంతో అక్కడే కుప్పకూలి పడిపోయాడు. దాదాపు రెండు గంటల పాటు ఎవరు గమనించకపోవడంతో రమేష్ ఊపిరాడక అక్కడికక్కడే చనిపోయాడు. ఎంతసేపటికి తమ కుమారుడు రాకపోవడంతో వరిగడ్డి వాము వద్ద వెతకగా ఊపిరాడక బాలుడు చనిపోయాడు. ఆ స్థితిలో తన కుమారుడు రమేష్ ను చూసిన తల్లిదండ్రులు సరస్వతి, రామాంజినేయులు వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. ఒక్కసారిగా గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకోవడంతో గ్రామంలో విషాదఛాయలు అల్లుకున్నాయి.

## సోషల్ మీడియాకి అడిక్ట్ అయ్యారా..









సోషల్ మీడియాలో దీనిని చాలా మంది వాడతారు. దీంతో చాలా టైమ్ వేస్ట్ అవుతుంది. అయితే, ఈ అలవాటు నుంచి బయట పడాలంటే ఏం చేయాలో తెలుసుకోండి. సోషల్ మీడియా నుంచి బయటపడాలంటే ముందుగా అవసరం లేని యాప్స్ నుంచి వచ్చే నోటిఫికేషన్స్ ఆఫ్ చేయండి. అదే విధంగా ప్రతిరోజూ మీరు వాడే యాప్స్‌ని మాత్రమే ట్రాక్ చేసి వాటికి ఎంత టైమ్ కేటాయిస్తున్నామో చూసి దానిని బట్టి అందులోనుంచి బయటపడండి.

ప్రైవసీ సెట్టింగ్స్.. రెగ్యులర్‌గా కొన్ని నోటిఫికేషన్స్ వస్తాయి. అవన్నీ మనల్ని డిస్టర్బ్ చేస్తాయి. అలా కాకుండా ఉండాలంటే వాటన్నింటిని ప్రైవసీ సెట్టింగ్స్ చెక్ చేసి ఆ నోటిఫికేషన్స్ ఆఫ్ చేయండి. ఫోన్‌లోని సోషల్ మీడియా యాప్స్ అన్నింటిని ఫోల్డర్‌లోకి తీసుకుని హైడ్ చేయండి. దీంతో మనం వెంటనే వాటిని ఓపెన్ చేయం. ఈ 5 ఫాలో అయితే లైఫ్‌లో సక్సెస్ అవుతారు..?

ఎగ్జిట్ అవ్వడం.. సోషల్ మీడియాలో కొన్ని అవసరం లేని విషయాల గురించి కొంతమంది అదే పనిగా ఫార్వర్డ్ మెసేజ్‌లు చేస్తుంటారు. అలా మరీ ఇబ్బందిగా ఉంటే ఆ యాప్ నుంచి, గ్రూప్స్ నుంచి ఎగ్జిట్ అవ్వడం మంచిది. రోజుకి కొంత.. ఒకేసారి సోషల్ మీడియా నుంచి బయటపడడం కుదరదు. కాబట్టి, రోజుకి కొంత టైమ్ పెట్టుకుని ఆ టైమ్‌లో సోషల్ మీడియా బ్రౌజ్ చేయండి. దీని వల్ల సోషల్ మీడియా వాడిన ఫీలింగ్ కూడా ఉంటుంది. లాగ్ ఔట్.. అదే విధంగా, సోషల్ మీడియా అకౌంట్స్ నుంచి ఎగ్జిట్ అయ్యేటప్పుడు లాగ్ ఔట్ చేయడం మంచిది. ఇలా చేస్తే ఆ యాప్స్ నుంచి నోటిఫికేషన్స్ రావు.

## ఇంట్లో పూల చెట్లు పెంచితే కలిగే లాభాలు..




పూలు అంటే చాలా మందికి ఇష్టం. వీటిని ఇంట్లోనే పెంచడం వల్ల చాలా లాభాలు ఉన్నా యి. వీటిని చూస్తేనే ఎంతో ఆనందంగా ఉంటుంది. అయితే, వీటితో పాటు ఆరోగ్యానికి కూడా కొన్ని లాభాలు ఉన్నాయని అధ్యయ నాలు చెబుతున్నాయి. వాటి గురించి తెలుసుకోండి. అధ్యయనాల ప్రకారం ఇంట్లో పూల మొక్కలు ఉంటే ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. వీటిని చూస్తూ వాటిని కలుపు తీయడం, చక్కగ పెంచడం వంటివన్నీ కూడా స్ట్రెస్ రిలీఫ్‌గా పనిచేస్తుందట. వీటి సువాసనల వల్ల మానసిక ప్రశాంతత ఉంటుంది. దీంతో పాటు నిద్రపోవడానికి కూడా హెల్ప్ అవుతాయి. ఇంట్లో పూలు మొక్కలు ఉంటే ఆ ఇల్లు ఎంత అందంగా కనిపిస్తుంది. కాబట్టి, ఇంట్లో ఈ మొక్కలు పెంచండి. చూడడానికి చాలా అందంగా ఉంటుంది. అదే విధంగా, ఆ మొక్కలకి పూలు పూచినప్పుడు మీరేదో సాధించినట్లుగా ఆనందాన్నిస్తుంది.

గాలిని ప్యూరిఫై.. చుట్టూ ఉన్న గాలిని ప్యూరిఫై చేయడంలో ఈ మొక్కలు బాగా హెల్ప్ చేస్తాయి. ఇవి మంచి శ్వాసని కూడా అందిస్తాయి. దీంతో పాటు వాటిని మీరు చూసుకోవడం ఓ రకమైన రెస్పాన్సిబుల్‌గా ఫీల్ అవుతారు. పూలు ఉంటే ఆ చుట్టూ సీతాకోకచిలుకలు వస్తాయి. వాటిని చూడగానే చాలా అందంగా అనిపిస్తాయి. మనసు బాలేనప్పుడు ఇలాంటివి ఓ పాజిటివిటీని అందిస్తాయి. దీంతో పాటు.. మొక్కలు మీ చుట్టూ ఉండే వెదర్‌ని కూడా బ్యాలెన్స్‌గా ఉంచుతాయి. మరీ వేడిగానూ మరీ చల్లగానూ లేకుండా చేస్తాయి.

## చుండ్రు సమస్య తగ్గట్లేదా..?











చుండ్రు సమస్య కారణంగా చాలా మంది బాధపడుతుంటారు. కొన్ని టిప్స్ ఫాలో అయితే.. ఇంట్లో చుండ్రు సమస్యను దూరం చేసుకోవచ్చు.

చుండ్రు.. చాలామంది ఎదుర్కొనే సాధారణ సమస్య. అమ్మాయిలనే కాదు, అబ్బాయిలు కూడా ఈ సమస్య కారణంగా ఇబ్బంది పడుతుంటారు. వాతావరణంలో కలిగే మార్పులు, మన శరీరంలో హార్మోన్ల స్థాయుల్లో జరిగే మార్పులు, జుట్టును సరిగ్గా శుభ్రం చేసుకోకపోవడం, జుట్టు ఆరకముందే జడ వేసుకోవడం వంటి కారణాల వల్ల చుండ్రు ఏర్పడే అవకాశం ఉంది. చుండ్ర కారణంగా.. దురద, జుట్టు నిర్జీవంగా మారడం, జుట్టు విపరీతంగా రాలుతుంది. చుండ్రు సమస్యను చెక్ పెట్టడానికి కొన్ని చిట్కాలు సహాయపడతాయి అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.?

టీ ట్రీ ఆయిల్..టీ ట్రీ ఆయిల్‌లో యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇవి చుండ్రుకు కారణమయ్యే.. ఫంగస్‌ను తొలగించడానికి తోడ్పడుతుంది. కొబ్బరి, ఆలివ్ ఆయిల్ వంటి క్యారియర్ ఆయిల్‌లో కొన్ని చుక్కల టీ ట్రీ ఆయిల్ మిక్స్ చేసి, దీన్ని తలకు అప్లై చేయండి. దీన్ని గంట పాటు ఆరనిచ్చి.. తేలికపాటి షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చుండ్రు సమస్యకు చెక్ పడుతుంది.

యాపిల్ సైడర్ వెనిగర్.. యాపిల్ సైడర్ వెనిగర్ స్కాల్ప్‌ని సమతుల్యం చేస్తుంది. ఇది చుండ్రు పెరుగుదలకు దోహదపడే.. ఈస్ట్ పెరుగుదలను తగ్గిస్తుంది. ఆపిల్ సైడర్ వెనిగర్, నీళ్లను సమాన భాగాలుగా తీసుకుని మిక్స్ చేయండి. దీన్ని తలకు అప్లై చేయండి. దీన్ని 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనిచ్చే.. తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండుసార్లు రిపీట్ చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.


కలబంద.. కలబందలో సీథింగ్, యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి చుండ్రు వల్ల కలిగే దురద, పొట్టును తగ్గించడానికి తోడ్పడతాయి. తాజా కలబదం గుజ్జును తలకు అప్లై చేసి సున్నితంగా మసాజ్ చేయండి. దీన్ని 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత సున్నితమైన షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.

పెరుగు, నిమ్మరసంతో.. చుండ్రు సమస్యను తగ్గించడానికి పెరుగు, నిమ్మరసం ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. ఇందుకోసం నాలుగు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడిలో రెండు టేబుల్‌స్పూన్ల నిమ్మరసం వేసి కలపాలి. ఆపై ఆ మిశ్రమంలో పెరుగు వేస్తూ పేస్ట్ అయ్యేంత వరకు ఉండలు లేకుండా మృదువుగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసుకొని అరగంట పాటు ఉంచుకోవాలి. ఇప్పుడు గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరిపోతుంది. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.

కొబ్బరి నూనె.. కొబ్బరి నూనె స్కాల్ప్‌కు తేమనందిస్తుంది. కొబ్బరి నూనె మాడును తేమగా ఉంచుతుంది, ఈస్ట్ పెరుగుదలను నివారిస్తుంది, చివరికి చుండ్రు సమస్యను తగ్గిస్తుంది. కొబ్బరి నూనెను డబుల్ బాయిల్ మెథడ్‌లో వేడి చేసి.. తలకు మసాజ్ చేయండి. రాత్రంతా అలాగే ఉంచి, మరుసటి రోజు ఉదయం మైల్డ్ షాంపూతో తలస్నానం చేయండి.

వేప నూనె.. వేప నూనెలో యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. ఇవి చుండ్రుకు కారణం అయ్యే.. ఫంగస్‌ను తొలగిస్తాయి. కొబ్బరి నూనె, బాదం నూనె వంటి క్యారియర్ ఆయిల్‌లో.. కొన్ని చుక్కల వేప నూనె మిక్స్ చేసి తలకు అప్లై చేసి మసాజ్ చేయండి. దీన్ని గంటపాటు అలానే ఉంచి.. తేలికపాటి షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చుండ్ర సమస్య దూరం అవుతుంది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

## ఫిట్‌నెస్ మెరుగుపడితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ రిస్క్ తగ్గుతుందా..



పురుషులు.. వార్షిక కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను మూడు శాతం లేదా అంతకంటే ఎక్కువ పెంచితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ ముప్పును దాదాపు 35 శాతం తగ్గించవచ్చని ఓ తాజా అధ్యయనం స్పష్టం చేసింది. ప్రోస్టేట్ క్యాన్సర్ పురుషులలో వచ్చే రెండవ అత్యంత సాధారణ క్యాన్సర్. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, 2020లో 10 మిలియన్ల మంది ప్రజలు ప్రోస్టేట్ క్యాన్సర్ కారణంగా మరణించారు. అదే ఏడాది, ప్రపంచవ్యాప్తంగా 1.41 మిలియన్ల మంది వ్యక్తులు ప్రోస్టేట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారని అంచనా. ఇది ప్రపంచంలో నాల్గవ అత్యంత సాధారణ క్యాన్సర్‌గా గుర్తించారు.ప్రోస్టేట్ గ్రంధి వాల్‌నట్ సైజ్‌లో ఉంటుంది. పురుషులలో పునరుత్పత్తికి ప్రోస్టేట్ గ్రంథే కీలకం. టెస్టిస్ స్పెర్మ్ ఉత్పత్తి చేస్తే.. అవి తేలికగా ఈదుతూ వెళ్లేందుకు అవసరమైన లిక్విడ్ ప్రోస్టేట్ గ్రంథి ఉత్పత్తి చేస్తుంది. స్మెర్మ్.. ఎగ్ దగ్గరకు వెళ్లే వరకు అవి చనిపోకుండా ప్రోటీన్లూ, ఎంజైములూ, గ్లూకోజూ, కాస్తంత కొవ్వుల సాయంతో ఈ లిక్విడ్ రక్షిస్తుంది. ప్రోస్టేట్ గ్రంధిలోని కణాలు నియంత్రణలో లేనప్పుడు ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. మేయో క్లినిక్ ప్రకారం, ప్రోస్టేట్‌లోని కణాల్లో మార్పులు జరిగినప్పుడు ఇది వచ్చే అవకాశం ఉంది. ఇలా అసాధారణంగా పేరుకుపోయిన కణాలు కణితిని ఏర్పరుస్తాయి, ఇది మొదట సమీపంలోని కణజాలంపై దాడి చేస్తుంది.

అధ్యయనం ఏమి చెబుతోంది.. బ్రిటిష్ జర్నల్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురించిన ఈ అధ్యయనం ప్రకారం, పురుషులు తమ ఫిట్‌నెస్ స్థాయిని మెరుగుపరచుకోవడానికి ప్రయత్నిస్తే.. ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే ముప్పు తగ్గుతుంది. ప్రతి ఏడాది 3 శాతం కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను పెంచితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ ముప్పు 35 శాతం తగ్గుతుందని ఈ అధ్యయనం పేర్కొంది. అధ్యయనం కోసం, పరిశోధకులు శారీరక శ్రమ, జీవనశైలి, ఆరోగ్యం, శరీర ద్రవ్యరాశి, ఎత్తు.. కనీసం రెండు కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్ పరీక్షల ఫలితాలను పరిశీలించారు. మొత్తం 181,673 మందిలో.. 57, 652 మంది మగవారిలో సైక్లింగ్ చేస్తుండగా పరిశీలించారు. ఇది తీవ్రమైన వ్యాయామం చేసేటప్పుడు వారు ఎంత ఆక్సిజన్‌ను ఉపయోగించారో నిర్ణయించడంలో సహాయపడింది. వారు ఆక్సిజన్‌ను ఎక్కువగా ఉపయోగించినట్లయితే, వారు మెరుగైన ఫిట్‌నెస్ స్థాయిలను కలిగి ఉన్నారని అర్థం. ఈ ఫలితాలను ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చిన పురుషులతో పరిశీలించారు.

సగటున 7 సంవత్సరాల కాలంలో, 592 మంది పురుషులు (మొత్తం నమూనాలో 1 శాతం) ప్రోస్టేట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారని, 46 (0.08 శాతం) వారు వ్యాధితో మరణించారని అధ్యయనం కనుగొంది. కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్ పెరిగిందా, స్థిరంగా ఉందా లేదా పడిపోయిందా అనే దాని ప్రకారం పాల్గొనేవారిని వర్గీకరించినప్పుడు, ఫిట్‌నెస్ క్షీణించిన వారి కంటే సంవత్సరానికి 3 శాతం లేదా అంతకంటే ఎక్కువ ఫిట్‌నెస్ మెరుగుపడిన వారికి ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం 35 శాతం తక్కువగా ఉంటుందని అధ్యయనం గుర్తించింది. అయితే, ఇది కేవలం పరిశీలనాత్మక అధ్యయనం మాత్రమేనని, కారణ కారకాలను స్థాపించలేమని, ఒక వ్యక్తి కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్, క్యాన్సర్ ప్రమాదం రెండింటిలోనూ జన్యుపరమైన అంశాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని పరిశోధకులు తెలిపారు.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే.

## వెల్లుల్లిని ఇలా తింటే కొలెస్ట్రాల్ తగ్గి చాలా సమస్యలు దూరం..











వెల్లుల్లి ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని కాల్చి తింటే మరీ మంచిది. గ్యాస్ట్రిక్ సమస్యల్ని దూరం చేయడంలో కూడా ఇది హెల్ప్ చేస్తుంది. పెళ్లి ఎప్పుడవుతుంది? ప్రేమ వివాహమా లేదా పెద్దలు కుదిర్చినదా?? దాంపత్య జీవితం ఎలా ఉంటుంది?? జ్యోతిష్కుడుని అడిగి తెలుసుకోండి. ఎన్నో అద్భుత ఔషధ గుణాలున్న వెల్లుల్లి తినడం అంటే అందరికీ ఇష్టం ఉండదు. ఘాటుగా ఉండే ఈ వెల్లుల్లి ఎన్నో బెనిఫిట్స్‌ని అందిస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల సీజనల్ సమస్యలు కూడా దూరమవుతాయి. మరీ ముఖ్యంగా దీనిని కాల్చి తింటే మరీ మంచిది. పూర్తి వివరాలు తెలుసుకోండి.

ఎలా కాల్చాలి.. వెల్లుల్లిని కాల్చడానికి ఓవెన్, గ్యాస్ వాడొచ్చు. వెల్లుల్లి పై భాగాన్ని కొద్దిగా కట్ చేయండి. దీనిపై ఆలివ్ ఆయిల్ వేసి ఉప్పు, నల్లమిరియాల పొడి జల్లి తక్కువ మంటపై కాల్చి తినండి. ఇలా రెండు నుంచి 3 రెబ్బలు తినడం మంచిది. దీని వల్ల కలిగే లాభాలు ఏంటంటే..

గుండె ఆరోగ్యం.. హైబీపి కారణంగా ఎక్కువగా గుండె సమస్యలు, స్ట్రోక్స్ వంటివి వస్తాయి. అలా కాకుండా ఉండాలంటే ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం గుండె ఆరోగ్యంగా ఉండేందుకు హైబీపిని కంట్రోల్ చేయాలి. వెల్లుల్లిలోని ప్రత్యేక గుణాలు హైబీపిని కంట్రోల్ చేసి గుండెని ఆరోగ్యంగా ఉంచుతాయి.

చెడు కొలెస్ట్రాల్ దూరం.. వెల్లుల్లి జీర్ణమయ్యాక దాని భాగంలో రక్తంలో కరిగిపోతాయి. వీటికి చెడు కొలెస్ట్రాల్‌ని కరిగించే శక్తి ఉంటుంది. దీనిని తీసుకోవడం కొలెస్ట్రాల్ వచ్చే సమస్యలు కూడా దూరమవుతాయి.

జలుబు, దగ్గు దూరం.. వెల్లుల్లిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఎక్కువగా ఉంటాయి. దీని వల్ల ఇమ్యూనిటీ బలంగా మారుతుంది. కొన్ని ఆరోగ్య సమస్యలకి కారణమయ్యే బ్యాక్టీరియా, వైరస్‌తో పోరాడతాయి. దీంతో దగ్గు, జలుబు వంటి సమస్యలు దూరమవుతాయి.

జీవన నాణ్యత పెరగడం.. కొన్ని చైనీస్ అధ్యయనాల ప్రకారం వెల్లుల్లి తినేవారు, తినని వారి కంటే ఎక్కువ కాలం జీవిస్తారని తేలింది. దీంతో పాటు వృద్ధాప్య లక్షణాలు కూడా దూరమవుతుంది.

డీటాక్స్.. శరీరాన్ని డీటాక్స్ చేయడంలో ఈ వెల్లుల్లి బాగా పనిచేస్తుంది. రెగ్యులర్‌గా తినడం వల్ల అల్జీమర్స్, డిమోన్షియా వంటి సమస్యలు దూరమవుతాయి. అథ్లెట్ల పనితీరు కూడా మెరుగ్గా మారుతుంది. ఎముకలు బలంగా మారతాయి.

## అల్లం టీ రోజూ తాగితే.. ఈ ప్రయోజనాలు మీ సొంతం..!



మన వంటింట్లో ఉన్న గొప్ప ఔషధాలల్లో అల్లం కూడా ఒకటి. దీన్ని మనం వంటల్లో ఎక్కువగా వినిగిస్తూ ఉంటారు. అల్లాన్ని వంటల్లోనే కాదు.. సంప్రదాయ ఔషధాల తయారీలోనూ వాడుతుంటారు. అల్లంలోని పోషకాలు, ఔషధ గుణాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు అంటున్నారు. అల్లంలో ఉండే జింజెరోల్, షోగోల్, జింజెరోన్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాలు.. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్‌గా పనిచేస్తాయి. అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు మెండుగా ఉంటాయి. అల్లంలో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, విటమిన్ బీ3, బీ6, సీ, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్, ఫోలేట్, నియాసిన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అల్లం టీ తరచు తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు అంటున్నారు. అవంటో ఈ స్టోరీలో చూద్దాం. యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి..

అల్లం టీలో ఉండే జింజెరాల్‌కు శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. తరచు అల్లం టీ తీసుకుంటే.. శరీరంలో ఇన్ఫ్లమేషన్, మంట, వాపును తగ్గిస్తుంది. అల్లం అర్థరైటిస్, కండరాల నొప్పి వంటి సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడుతుంది. ఇది గుండె సమస్యలు, క్యాన్సర్, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాల ముప్పును తగ్గిస్తుంది. జీర్ణక్రియకు తోడ్పడుతుంది.. అల్లం టీ తరచు తీసుకుంటే.. జీర్ణక్రియ మెరుగ్గా పనిచేస్తుంది. అల్లం టీ జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని పెంచుతుంది, జీర్ణవ్యవస్థ ద్వారా ఆహారం కదలికను వేగవంతం చేస్తుంది. అల్లంలోని సమ్మేళనాలు జీర్ణక్రియను ప్రేరేపించి.. అజీర్ణం, ఉబ్బరం, వికారం వంటి జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడతాయి.

ఇమ్యూనిటీ బూస్ట్ చేస్తుంది.. అల్లం టీ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. దీనిలోని శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు.. శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. తద్వారా రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి, ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. అల్లం టీ తరచు తాగితే.. జలుబు, దగ్గు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల ముప్పు తగ్గుతుంది. అల్లం నెలసరి సమయంలోని లక్షణాలను తగ్గించడానికి తోడ్పడుతుంది. అల్లంలోని యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు.. కడుపు నొప్పి, తిమ్మిరి వంటి సమస్యలను తగ్గించడానికి తోడ్పడతాయి. మీరు నెలసరి సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటుంటే.. అల్లం టీ తాగితే, ఉపశమనం లభిస్తుంది. అల్లం టీ మోషన్ సిక్‌నెస్, గర్భధారణ సమయంలో మార్నింగ్ సిక్‌నెస్, కీమోథెరపీ-ప్రేరిత వికారం వంటి వాటిని తగ్గించడానికి తోడ్పడుతుంది. అల్లంలోని సమ్మేళనాలు.. కడుపుని శాంతపరచి.. చంచలమైన భావాలను తగ్గిస్తుంది. బరువు కంట్రోల్‌లో ఉంటుంది.. అల్లం టీ తరచు తీసుకుంటే.. బరువు కంట్రోల్‌లో ఉంటుందని నిపుణులు అంటున్నారు. అల్లంలోని సమ్మేళనాలు జీవక్రియను మెరుగుపరుస్తా యి, ఆకలిని కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి, ఆకలి భావాలను తగ్గిస్తాయి. బరువు తగ్గాలనుకునేవారు, వెయిట్ కంట్రోల్‌లో ఉంచుకోవాలనుకునేవారు అల్లం టీ కచ్చితంగా తాగాలని సూచిస్తున్నారు.

# వేతనాల పెంపుపై ఇన్ఫోసిస్ కీలక ప్రకటన..




దేశంలోని రెండో అతిపెద్ద ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్.. కీలక ప్రకటన చేసినట్లుగా తెలుస్తోంది. ఎప్పటినుంచో ఉద్యోగులకు వేతనాల పెంపు వాయిదా వేస్తూ వస్తున్న ఈ కంపెనీ ఇప్పుడు ఫిబ్రవరి నెలాఖర్లోగా ఇంక్రిమెంట్ లెటర్స్ అందించనున్నట్లు తెలిసింది. దీని గురించి ఈ వ్యవహారం గురించి తెలిసిన వ్యక్తులు వెల్లడించినట్లు పలు మీడియాల్లో వార్తలు వస్తున్నాయి.

ఐటీ ఉద్యోగులకు గత కొంత కాలంగా గడ్డు పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఆయా ఐటీ కంపెనీల్లో ఉద్యోగుల సంఖ్య తగ్గుతూ వస్తుండటం ఒక కారణం కాగా.. ఖర్చుల్ని తగ్గించుకోవడంలో భాగంగా ఆయా కంపెనీలు ఉద్యోగుల్ని తొలగిస్తూ కూడా వస్తున్నాయి. ఆర్థిక మందగమనం నేపథ్యంలో.. ఈ రంగానికి డిమాండ్ తగ్గిపోయినట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా అంతర్జాతీయ ప్రముఖ టెక్ కంపెనీలు పెద్ద మొత్తంలో ఉద్యోగుల్ని తొలగించడం.. ఆ తర్వాత ఇదే ఎఫెక్ట్ దేశీయ ఐటీ కంపెనీలపైనా పడటం తెలిసిందే. దీంతో.. ఇక్కడ కూడా ఉద్యోగులకు వేతనాలు పెంచకపోవడం.. ఇతర ప్రోత్సాహకాలు తగ్గించడం.. కొత్తగా ఉద్యోగుల్ని నియమించుకోకపోవడం వంటివి జరిగాయి. అయితే ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి.

ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రముఖ ఐటీ కంపెనీలు కీలక ప్రకటనలు చేశాయి. చాలా వరకు వేతనాల పెంపును ప్రకటించాయి. ఈ ఆర్థిక సంవత్సరం అక్టోబర్– డిసెంబర్ త్రైమాసికంలో మంచి ఫలితాల్ని నమోదు చేయడం ఇందుకు ఒక కారణం. ఇన్ఫోసిస్ కూడా ఫలితాల సందర్భంగా.. దీనిపై ప్రకటన చేయగా.. ఇప్పుడు ఎప్పుడు వేతనాల పెంపు అమల్లోకి వస్తుందో తెలియజేసినట్లు సమాచారం.

ఫిబ్రవరి నెల ఆఖర్లోనే ఇన్ఫోసిస్.. తమ ఉద్యోగులకు వేతనాల పెంపునకు సంబంధించి ఇంక్రిమెంట్ లెటర్స్ అందించనుందంట. అయితే.. సగటున ఉద్యోగులకు 5 నుంచి 8 శాతం వరకు వేతనాల పెంపు ఉంటుందని.. ఇన్ఫోసిస్ వేతనాల పెంపు వ్యవహారం గురించి తెలిసిన కొందరు వ్యక్తులు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వేతనాల పెంపు ఏప్రిల్ 1 నుంచే అమల్లోకి రానున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడిప్పుడే ఐటీకి మళ్లీ డిమాండ్ పెరుగుతుండటం సహా వచ్చే ఆర్థిక సంవత్సరంలో తమ బడ్జెట్ అంచనాలు పెరుగుతాయని టెక్ కంపెనీలు అంచనా వేస్తున్నాయి. మన ఐటీ కంపెనీలకు ఆదాయం ఎక్కువగా నార్త్ అమెరికా నుంచే వస్తుందన్న సంగతి తెలిసిందే. మరోవైపు బ్యాచ్‌ల వారీగా ఇన్ఫోసిస్.. ప్రమోషన్ లెటర్స్ ఇప్పటికే ఇస్తోందని సమాచారం. డిసెంబర్ నెలలోనే తొలి బ్యాచ్‌కు ఇచ్చిందని.. ఇప్పుడు ఫిబ్రవరిలో రెండో దశ ప్రమోషనల్ లెటర్స్ ఇస్తుందని తెలుస్తోంది.

# ఉద్యోగులకు దిగ్గజ టెక్ కంపెనీ షాక్..



దిగ్గజ టెక్ సంస్థ మెటా ప్లాట్ ఫామ్స్ మరోసారి షాకింగ్ నిర్ణయం తీసుకుంది. భారీగా ఉద్యోగుల తొలగింపులకు సిద్ధమైంది. ఈసారి ఏకంగా 4 వేల మందికి పింక్ స్లిప్స్ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 10నే ఉద్యోగులకు మెమోలు అందించనుందని పలు మీడియా నివేదికుల చెబుతున్నాయి. ఆ వివరాలు తెలుసుకుందాం.

ప్రపంచ స్థాయి టెక్ దిగ్గజం, ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా ప్లాట్ ఫామ్స్ తమ ఉద్యోగులకు షాకిచ్చింది. మరోసారి భారీగా తొలగింపులకు సిద్ధమైంది. ఈసారి సంస్థలోని మొత్తం ఉద్యోగుల్లో 5 శాతం మేర తొలగిస్తున్నట్లు తెలుస్తోంది. అంటే దాదాపు 4000 మందిపై ప్రభావం పడనుందని అంతర్జాతీయ మీడియాలు పేర్కొంటున్నాయి. ఫిబ్రవరి 10వ తేదీనే లేఆఫ్స్‌కి సంబంధించిన మెమోలు ఉద్యోగులు అందించనున్నారని సమాచారం. ఇందుకు సంబంధించిన ఓ మెమో లీకైనట్లు బిజినెస్ ఇన్‌సైడర్ న్యూస్ సంస్థ ఓ కథనం ప్రచురించింది. కంపనీలో పని తీరు సరిగా లేని ఉద్యోగులను తొలగిస్తున్నట్లు మెటా వర్గాలు తెలిపినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ ఏడాది మెటో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోసం భారీగా పెట్టుబడి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ కారణంగానే ఒక్కసారిగా భారీ లేఆఫ్స్‌కి తెరతీసినట్లు టెక్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ నిర్ణయంతో కంపెనీలోని 5 శాతం మంది ఉద్యోగులపై ప్రభావం పడనుంది. ఈ విషయంపై గత నెలలో సిబ్బందితో మాట్లాడిన కంపెనీ సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ క్లారిటీ ఇచ్చారు. సరైన పని తీరు లేని వారిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

ఆసియా, ఆఫ్రికా, యూరప్ సహా అంతర్జాతీయంగా మొత్తం 12 దేశాల్లో ఈ లేఆఫ్స్ ఉంటాయని కంపెనీ వర్గాలు తెలిపాయి. అయితే, ఉద్యోగాలు కోల్పోయిన వారికి సంస్థ నుంచి అందాల్సిన ఆర్థిక, వృత్తి పరమైన సహాయం అందుతుందని మార్క్ జుకర్‌బర్గ్ తెలిపారు. ఈసారి 3000 మంది ఉద్యోగులను తొలగిస్తున్నారని తొలుత వార్తలు వచ్చాయి. ఆ తర్వాత ఆ సంఖ్య 4 వేలకు చేరినట్లు తెలుస్తోంది. భారీగా లేఆఫ్స్ చేపట్టడం టెక్ ఉద్యోగుల్లో మళ్లీ ఆందోళనలు పెంచుతోంది.

కోవిడ్–19 మహమ్మారి విజృంభణ తర్వాత టెక్, ఐటీ ఇండస్ట్రీలో భారీగా లేఆఫ్స్ జరిగిన సంగతి తెలిసిందే. అయితే, గతేడాది నుంచి కాస్త కోలుకున్నప్పటికీ ఉద్యోగుల్లో మాత్రం ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే దిగ్గజ టెక్ సంస్థలైన మైక్రోసాఫ్ట్, అమెజాన్, సేల్స్ ఫోర్స్ వంటి ఇతర సంస్థలు వేలాది మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించడం గమనార్హం. దీంతో మరోసారి టెక్ ఉద్యోగుల భవిష్యత్తు అయోమయంలో పడిపోయిందని చెప్పవచ్చు. చాలా సంస్థలు ఉద్యోగుల పనితీరుపై ఫోకస్ పెట్టాయి. సరిగా లేని ఉద్యోగులను ఇళ్లకు పంపించేస్తున్నాయి.

# మ్యూచువల్ ఫండ్ కీలక నిర్ణయం..



దేశీయ దిగ్గజ అసెట్ మెనేజ్మెంట్ కంపెనీల్లో ఒకటైన టాటా మ్యూచువల్ ఫండ్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ ఏఎంసీకి చెందిన రెండు పాపులర్ ఈక్విటీ ఫండ్ పథకాలను విలీనం చేస్తేందుకు ఆమోదం తెలిపింది. టాటా క్వాంట్ ఫండ్ టాటా ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ స్కీమ్స్ విలీనం కానున్నాయి. క్వాంట్ ఫండ్‌ను ట్రాన్స్‌ఫర్ స్కీమ్‌గా వ్యవహరిస్తారు. ఇక ఫ్లెక్సీ క్యాప్ ఫండ్‌ను సర్వైవింగ్ స్కీమ్‌గా వ్యవహరిస్తారు. అంటే ఫ్లెక్సీ క్యాప్ ఫండ్‌గా అందుబాటులో ఉండనుందని అర్థమవుతోంది. ఈ రెండు ఫండ్స్ విలీనం చేసేందుకు రికార్డ్ తేదీని మార్చి 21, 2025గా టాటా మ్యూచువల్ ఫండ్స్ నిర్ణయించింది. ఈ మేరకు తమ యూనిట్ హోల్డర్లకు నోటీసుల ద్వారా సమాచారం అందించింది.

సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (మ్యూచువల్ ఫండ్స్) రెగ్యులేషన్స్ 1996లోని రెగ్యులేషన్ 18ప్రకారం ఈ విలీనం ఉండనుందని టాటా మ్యూచువల్ ఫండ్ తెలిపింది. 30 రోజుల్లోగా ఈ విలీనం అమలులోకి రానుంది. మెర్జర్ స్కీమ్ కి చెందిన యూనిట్ హోల్డర్లకు ఎలాంటి ఎగ్జిట్ లోడ్ ఉండదు. అంటే టాటా క్వాంట్ ఫండ్ యూనిట్ హోల్డర్లు ఫ్లెక్సీ క్యాప్ ఫండ్‌లోకి మారతారని, ఈ మార్పు సమయంలో ఎలాంటి ఛార్జీలు ఉండవని నోటీసులో పేర్కొంది. ఈ క్రమంలో ఫిబ్రవరి 13, 2025 నుంచి టాటా క్వాంట్ ఫండ్ యూనిట్ల విక్రయాలను నిలిపివేస్తున్నట్లు తెలిపింది.

విలీనం అయ్యే స్కీమ్ టాటా క్వాంట్ ఫండ్ యూనిట్ హోల్డర్లకు రాతపూర్వక సమాచారాన్ని అందిస్తున్నట్లు టాటా మ్యూచువల్ ఫండ్ తెలిపింది. కొత్త స్కీమ్ టాటా ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ ఎన్ని యూనిట్లు వస్తాయి, పన్ను సమస్యలు ఏముంటాయి, ఆర్థిక సమాచారం వంటి వివరాలు అందిస్తున్నట్లు పేర్కొంది. రికార్డ్ తేదీ మార్చి 21 నుంచి టాటా క్వాంట్ ఫండ్ యూనిట్ హోల్డర్లు టాటా ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ యూనిట్ హోల్డర్లుగా మారనున్నారు.

మరోవైపు.. ప్రస్తుత నియంత్రణ అవసరాల పరంగా టాటా క్వాంట్ ఫండ్లలోని యూనిట్ హోల్డర్లు విలీనానికి అనుకూలంగా లేకుంటే ఎటువంటి నిష్క్రమణ లోడ్ లేకుండా ప్రస్తుత నికర ఆస్తి విలువ వద్ద యూనిట్లు విక్రయించేందుకు ఒక ఆప్షన్ ఇస్తారు. విలీనానికి అంగీకరించని యూనిట్ హోల్డర్లు ఫిబ్రవరి 19, 2025 నుంచి మార్చి 20, 2025 వరకు ఎగ్జిట్ ఆఫర్ ఉంటుంది. మార్చి 20, 2025 నాటికి ఎలాంటి రిడంప్షన్ లేదా స్విచ్ రిక్వెస్ట్ రాకుంటే ఆటోమేటిక్‌గా టాటా క్వాంట్ ఫండ్ యూనిట్లు టాటా ఫ్లెక్సీ క్యాప్ ఫండ్‌గా మారతాయి.

# 7 రోజుల్లో 40 శాతం జంప్!

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం సెషన్లో ఆరంభంలో భారీగా పడిపోగా.. ఆఖర్లో తేరుకున్నాయి. అయినప్పటికీ నష్టాల్లోనే ముగిశాయి. గత 5 సెషన్లు మాత్రం స్టాక్ మార్కెట్లు కుప్పకూలిపోయిన సంగతి తెలిసిందే. మార్కెట్లు భారీగా పడిపోయినప్పటికీ ఒక స్టాక్ మాత్రం 7 సెషన్లుగా అప్పర్ సర్క్యూట్ కొడుతూనే ఉంది. దీని గురించి చూద్దాం.

స్టాక్ మార్కెట్లు గత కొద్ది రోజులుగా తీవ్ర ఒడుదొడుకుల్లో లోనవుతున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న కఠిన నిర్ణయాలు.. మార్కెట్లో అనిశ్చితికి కారణమవుతోంది.

ట్రంప్ వరుసగా దిగుమతి సుంకాలు విధిస్తుండగా.. భారత స్టాక్ మార్కెట్లపైనా ఈ ప్రభావం కనిపిస్తోంది. ఇవాళ్టితో (బుధవారం) మినహాయిస్తే గత 5 సెషన్లలో చూసినట్లయితే సెన్సెక్స్ ఏకంగా 2 వేల పాయింట్లకుపైగా పడిపోయింది. నిఫ్టీ కూడా భారీగానే పతనమైంది. ఇన్వెస్టర్ల సంపదగా పరిగణించే లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ రూ. 17 లక్షల కోట్లకుపైగా తగ్గింది. అయితే బుధవారం సెషన్లో మాత్రం కాస్త ఊరట దక్కింది.

ఫిబ్రవరి 12న కూడా ఆరంభంలో స్టాక్ మార్కెట్లు భారీగా పడిపోయాయి. ఒక దశలో సెన్సెక్స్ 900 పాయింట్లకుపైగా పడిపోగా.. ఇంట్రాడేలో తేరుకుంది.




మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో లాభాల్లోకి వచ్చిన సూచీలు ఆఖర్లో మాత్రం స్వల్ప నష్టాలతో ముగించాయి. సెన్సెక్స్ చివరకు 120 పాయింట్లకుపైగా పడిపోయి 761,71 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 26 పాయింట్లు తగ్గి 23,045 వద్ద స్థిరపడింది.

అయితే గత కొన్ని రోజులుగా మార్కెట్లు ఇలా నష్టపోతున్నప్పటికీ.. ఒక స్టాక్ గురించి మనం ప్రధానంగా మాట్లాడుకోవాలి. మార్కెట్ లాభనష్టాలతో సంబంధం లేకుండా ఇది వరుసగా అప్పర్ సర్క్యూట్స్ కొడుతూనే ఉండటం విశేషం. అదే శ్రీ అధికారి బ్రదర్స్ టెలివిజన్ నెట్‌వర్క్ లిమిటెడ్. బుధవారం సెషన్లో ఈ స్టాక్ 5 శాతం అప్పర్ సర్క్యూట్ కొట్టి రూ. 522.10 వద్ద స్థిరపడింది. ఈ క్రమంలోనే వరుసగా వారం రోజులుగా ఈ స్టాక్ అప్పర్ సర్క్యూట్లోనే ఉండటం విశేషం.

చివరగా ఫిబ్రవరి 3న ఈ స్టాక్ ధర రూ. 371.15 వద్ద ఉండగా.. ఫిబ్రవరి 4, 5, 6, 7, 10, 11, 12 ఇలా వరుసగా ఏడో సెషన్లో కూడా 5 శాతం అప్పర్ సర్క్యూట్ కొట్టింది. దీంతో ఇన్వెస్టర్లు పండగ చేసుకున్నారని చెప్పొచ్చు. ఇక కంపెనీ మార్కెట్ విలువ రూ. 1.32 వేల కోట్లుగా ఉంది. స్టాక్ 52 వారాల గరిష్ట విలువ రూ. 2219.95 కాగా.. కనిష్ట ధర రూ. 41.25 గా ఉంది.

గత 5 రోజుల్లో 21 శాతానికిపైగా పెరిగింది. నెలలో మాత్రం 40 శాతానికిపైగా నష్టాల్ని అందించింది. ఏడాది వ్యవధిలో చూస్తే 1100 శాతానికిపైగా రిటర్న్స్ అందించింది. ఐదేళ్లలో చూస్తే 38 వేల శాతానికిపైగా పెరగడం మరో విశేషం.

అయితే మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం మర్చిపోవద్దు. అప్పుడు మాత్రమే ఎక్కువగా రిస్క్ లేకుండా రిటర్న్స్ అందుకోవచ్చు.



# అమెరికన్లలో తీవ్ర భయాందోళనలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలో ఎలాన్ మస్క్ చాలా కీలక వ్యక్తిగా మారారు. ఇప్పటికే ఆయనకు డోజ్ బాధ్యతలు అప్పగించిన ట్రంప్.. తాజాగా మరిన్ని అధికారాలను కట్టబెట్టారు. దీంతో ఎలాన్ మస్క్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో అని అమెరికన్లలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. అమెరికా ప్రభుత్వ ఉద్యోగాల్లో కోతలు విధించి.. అనవసర ఖర్చును నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడంలో భాగంగా ట్రంప్, మస్క్ అనేక సంచలన నిర్ణయాలకు తెరతీస్తున్నారు.

రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్.. తన 2.0 పాలనలో సంచలన నిర్ణయాలు ఉంటాయని మొదటి నుంచీ చెబుతూనే ఉన్నారు. వృథా ఖర్చులు తగ్గించి.. ప్రభుత్వ ఖజానాపై భారం తగ్గిస్తానని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి నియామకాలు, తొలగింపులు చూసుకునేందుకు.. డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ–డోజ్‌ను ట్రంప్ ఏర్పాటు చేశారు. ఈ డోజ్ బాధ్యతలను ప్రపంచ అపర కుబేరుడు.. టెస్లా, స్పేస్ ఎక్స్, ట్విటర్ సంస్థల అధినేత ఎలాన్ మస్క్‌కు అప్పగించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే చర్యలు చేపట్టిన డోజ్.. అధికంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులను ఉద్యోగాల నుంచి తొలగించింది. మరోవైపు.. తాజాగా ఎలాన్ మస్క్‌కు మరిన్ని అధికారులు ట్రంప్ కట్టబెట్టడంతో అమెరికాలో భారీగా ఉద్యోగాల కోతలు ఉంటాయని అమెరికన్ల భయపడిపోతున్నారు.

తాజాగా ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డోజ్‌కు మరిన్ని అధికారాలు కల్పించే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై డొనాల్డ్ ట్రంప్ సంతకం చేశారు. అయితే ట్రంప్ సంతకం చేసే సమయంలో ఓవల్ ఆఫీస్‌లో ఎలాన్ మస్క్ తన నాలుగేళ్ల కుమారుడు %శ్ద ా–శఱఱ% తో కలిసి ఉండడం గమనార్హం. ఈ నిర్ణయంతో అమెరికాలో భారీగా ప్రభుత్వ ఉద్యోగాల కోతలు ఉండనున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. ఇక నుంచి అమెరికా ఫెడరల్ ఏజెన్సీలు.. డోజ్‌ను సంప్రదించిన తర్వాతే ఉద్యోగులను నియమించుకోవడం, తొలగించడం చేయాలని తాజాగా జారీ చేసిన ఉత్తర్వుల్లో ట్రంప్ వెల్లడించారు. ప్రతీ ఫెడరల్ ఏజెన్సీ తక్కువ ఉద్యోగులతో పనిచేయాలని.. అవసరమైన మేరకు మాత్రమే కొత్త ఉద్యోగులను తీసుకోవాలని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా డోజ్ పనితీరును డొనాల్డ్ ట్రంప్ ప్రశంసలు గుప్పించారు. ఇక డోజ్ తీసుకుంటున్న నిర్ణయాలపై దావాలు నమోదు అవుతున్నా.. వాటిని పట్టించుకోకుండా ముందుకు సాగాలని మస్క్‌కు సూచించారు. అమెరికా ప్రభుత్వంలో భారీ సంస్కరణలు తీసుకువచ్చేందుకే రిపబ్లికన్ పార్టీని అమెరికన్లు



ఓటు వేసి గెలిపించారని ఎలాన్ మస్క్ తెలిపారు. అందుకే ఈ నిర్ణయాలు తీసుకుంటున్నామని.. ప్రజాస్వామ్యం అంటే ఇదే అని పేర్కొన్నారు. పారదర్శకంగా పనిచేసేందుకు డోజ్ ఎల్లప్పుడూ ప్రయత్నిస్తుందని వివరించారు. వృథా ఖర్చులు, అనవసర ఉద్యోగులను తగ్గించకపోతే అమెరికా దివాలా తీస్తుందని ఎలాన్ మస్క్ వెల్లడించారు.

# 7 వేలకు పైగా కోళ్లను చంపిన మహారాష్ట్ర సర్కారు!

రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్రను బర్డ్ ఫ్లూ కుదిపేస్తోంది. ఇప్పటికే బర్డ్ ఫ్లూ కారణంగా అనేక కోళ్లు, పక్షులు, జంతువులు మృత్యువాత పడగా.. తాజాగా మహారాష్ట్ర సర్కారే కోళ్లను చంపేస్తోంది. అలాగే బర్డ్ ఫ్లూ ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చే గుడ్లను సైతం నాశనం చేస్తోంది. బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సర్కారు చెబుతుండగా.. ప్రజలంతా తీవ్రంగా భయపడిపోతున్నారు.

మహారాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది జనవరి ఒకటవ తేదీ నుంచి బర్డ్ ఫ్లూ ప్రభావిత ప్రాంతమైన 7 ప్రాంతాలను గుర్తించింది. ఈక్రమంలోనే అక్కడ ఉన్న 7,200 కోళ్లను చంపేసింది. అలాగే 2 వేల 230 గుడ్లను నాశనం చేసింది. చంద్రపూర్ జిల్లాలోని మంగ్లీ గ్రామంలో తాజాగా బర్డ్ ఫ్లూ వ్యాప్తిని చెందింది. ఈక్రమంలోనే అక్కడి నుంచి 5 కిలో మీటర్ల దూరంలో ఉన్న అన్ని గ్రామాల్లో ఇప్పటికే 2,065 కోళ్లు చనిపోయాయి.

అయితే విషయం గుర్తించిన రాష్ట్ర పశు సంవర్ధక శాఖ అధికారులు ప్రభావిత ప్రాంతం నుంచి 5 కిలో మీటర్ల దూరంలో ఉన్న అన్ని కోళ్లు, గుడ్లు, పశుగ్రాసాన్ని నాశనం చేయాలని నిర్ణయించింది. ఈక్రమంలోనే చంద్రాపూర్ జిల్లాలో 1,165 గుడ్లతో పాటు 50 కిలోల దాణాను నాశనం చేయించింది. అలాగే కోళ్ల పెంపకం దారులకు నష్ట పరిహారంగా రూ.2,91,963 అందించారు. ఫిబ్రవరి 6వ తేదీ వరకు మహారాష్ట్రలోని లాతూర్, నాందేడ్, నాగ్‌పూర్, థానే, రాయ్‌గఢ్, చంద్రాపూర్ జిల్లాల నుంచి ఇప్పటి వరకు మొత్తంగా 7 బర్డ్ ఫ్లూ ప్రభావిత కేంద్రాలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా లాతూర్ జిల్లాలోని ఉద్గిర్ తాలూకాలో 71 కాకులు చనిపోయాయి. ఈక్రమంలోనే వీటికి పరీక్షలు చేయగా.. బర్డ్ ఫ్లూ కారణంగానే ఇవి ప్రాణాలు కోల్పోయినట్లు గుర్తించారు. కేవలం కాకులు, కోళ్లలోనే కాకుండా పులులు, చిరుతలు, రాబందుల్లోనూ బర్డ్ ఫ్లూ నిర్ధారణ అయినట్లు వివరించారు. అలాగే నాగ్‌పూర్‌లోని గోరేవాడ రెస్క్యూ సెంటర్‌లో ఉంచిన 3 పులులు, ఒక చిరుత పులి సహా 693 జంతువులు, పక్షులు బర్డ్ ఫ్లూ కారణంగా చనిపోయిట్లు తెలిపారు. ముఖ్యంగా ఇందులో మూడు తెల్లటి వీపు గల రాబందులు కూడా ఉన్నట్లు చెప్పారు. పశుసంవర్ధక శాఖ అధికారులు మాట్లాడుతూ.. వ్యవస్థీకృత పౌల్ట్రీ సంస్థల నుంచి ఇప్పటి వరకు ఒక్క కేసు కూడా నివేదించబడలేదని తెలిపారు. కోళ్ల ఫాంల యజమానులు బయో భద్రతా చర్యలు చేపట్టారని.. ముఖ్యంగా కోళ్లు వలస పక్షులతో సంబంధంలోకి రాకుండా చూసుకుంటున్నాయని చెప్పుకొచ్చారు. వీటి వల్లే బర్డ్ ఫ్లూ వ్యాప్తిని నివారించవచ్చని స్పష్టం చేశారు.

# ప్రపంచంలోనే అవినీతి దేశంగా దక్షిణ సూడాన్



ప్రపంచంలోనే అత్యంత అవినీతి కలిగిన దేశంగా ఈ ఏడాది దక్షిణ సూడాన్ చెత్త రికార్డు సృష్టించింది. ఇక అవినీతి అతి తక్కువ ఉన్న దేశంగా డెన్మార్క్ తొలి స్థానంలో నిలిచింది. ఈ అవినీతి దేశాల జాబితాలో భారత్ 96వ స్థానంతో సరిపెట్టుకుంది. అది గత ఏడాదితో పోల్చితే 3 స్థానాలు పడిపోయింది. మొత్తం ప్రపంచంలోనే 180 దేశాలతో జాబితా రూపొందించింది. అయితే గత 3 ఏళ్లుగా వరుసగా భారత్ స్థానం పడిపోతుండటం గమనార్హం.

2024 ఏడాదికి సంబంధించి ప్రపంచంలోనే అత్యంత అవినీతి ఉన్న దేశాల జాబితా తాజాగా విడుదలైంది. గతేడాదికి సంబంధించి కరప్షన్ పెర్సెప్షన్స్ ఇండెక్స్‌ను ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ అనే సంస్థ విడుదల చేసింది. మొత్తం 180 దేశాలకు సంబంధించిన అవినీతి సూచీని విడుదల చేసింది. ఈ జాబితాలో భారత్ స్థానం మరోసారి పడిపోయింది. 2023 ఏడాదిలో 93వ స్థానంలో ఉన్న భారత్.. 2024కు వచ్చే సరికి మూడు స్థానాలు పడిపోయి.. 96వ స్థానంలో నిలిచింది. ప్రతీ సంవత్సరం నిపుణులు, వ్యాపారవేత్తల దృష్టిలో ఆయా దేశాల్లో అవినీతి ఎలా ఉంది అనే అంచనాలతో ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ వెల్లడించింది. టాప్–5లో డెన్మార్క్, ఫిన్లాండ్, సింగపూర్, న్యూజిలాండ్, లక్సంబర్గ్ నిలిచాయి.

ఆయా దేశాల్లో ఉండే అవినీతిని బట్టి ఈ సూచీలో 0 నుంచి 100 వరకు స్కోర్‌ను కేటాయించారు. సున్నా స్కోర్ ఉంటే అత్యంత అవినీతి దేశంగా.. 100 స్కోర్ సాధిస్తే అసలు అవినీతి లేని దేశంగా పరిగణిస్తారు. ఈ లిస్ట్‌లో మొట్టమొదటి స్థానంలో డెన్మార్క్ నిలిచింది. 100 స్కోరుకు గానూ డెన్మార్క్ 90 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. డెన్మార్క్ తర్వాత 88 పాయింట్లతో ఫిన్లాండ్ రెండో స్థానంలో ఉంది. మరోవైపు.. 84 పాయింట్లతో సింగపూర్ మూడో స్థానంలో.. 83 పాయింట్లతో న్యూజిలాండ్ నాలుగో స్థానంలో.. 81 పాయింట్లతో లక్సంబర్గ్ ఐదో స్థానంలో నిలిచాయి.

ఇక అవినీతి దేశాల జాబితాలో భారత్ 96వ స్థానంలో ఉన్నట్లు ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ వెల్లడించింది. 100 పాయింట్లకు గానూ భారత్ కేవలం 38 స్కోరు సాధించినట్లు పేర్కొంది. అయితే అంతకుముందు ఏడాది 2023లో 39 పాయింట్లతో భారత్ 93వ స్థానంలో ఉండగా.. 2024 ఏడాదిలో మాత్రం మూడు స్థానాలు పడిపోయి 96వ స్థానంలో నిలిచింది. అంతకుముందు 2022లో 40 పాయింట్లతో 85వ స్థానంలో భారత్ నిలిచింది. ఇక ఈ జాబితాలో చైనా 76వ స్థానంలో ఉంది. భారత్‌కు పొరుగున ఉన్న దేశాలైన పాకిస్తాన్ 27 పాయింట్లతో 135వ ర్యాంకులో ఉంది. 32 పాయింట్లతో శ్రీలంక 121వ ర్యాంకు.. బంగ్లాదేశ్ 149వ ర్యాంకులో ఉన్నాయి. తాలిబన్‌లు పాలిస్తున్న ఆఫ్ఘనిస్థాన్ కేవలం 17 పాయింట్లతో 165వ స్థానంలో ఉంది. ఇక ఈ అవినీతి దేశాల జాబితాలో అత్యంత అవినీతిమయమైన దేశంగా దక్షిణ సుడాన్ నిలిచింది. కేవలం 8 పాయింట్లతో ఈ లిస్ట్‌లో అట్టడుగున 180వ స్థానంలో నిలిచింది. కింది నుంచి రెండో స్థానంలో 9 పాయింట్లతో 179వ స్థానం.. 10 పాయింట్లతో వెనుజులా 178వ స్థానం.. 12 పాయింట్లతో సిరియా 177వ స్థానం.. లిబియా 13, ఈక్వటోరియల్ గునియా 13, నికరాగ్వా 15తో అత్యంత అవినీతిమయమైన దేశాలుగా నిలిచాయి.

# ఉచితాలతో ప్రజలను సోమరులుగా మారుస్తున్నారు..

ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఇచ్చే ఉచిత వాగ్దానాలపై సర్వోన్నత న్యాయస్థానం మరోసారి తీవ్రంగా స్పందించింది. ఈ హామీలను తప్పుపట్టిన సుప్రీంకోర్టు... ఉచిత ప్రకటనలు సరికాదని హితవు పలికింది. ఆ విధానాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని.. ఇది ప్రజలను సోమరులుగా మారుస్తుందని వ్యాఖ్యానించింది. ఉచిత రేషన్, డబ్బు అందడం వల్ల ఎవరూ పనిచేయడానికి కూడా ఇష్టపడటం లేదని, ఇలాంటివి మానుకోవడం ఉత్తమమని అభిప్రాయపడింది. గతంలోనూ సుప్రీంకోర్టు ఇలాంటి వ్యాఖ్యలు చేసింది.

ఉచితాలపై సర్వోన్నత న్యాయస్థానం మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ప్రకటించిన ఉచితాలను తప్పుబట్టింది. ఉచితంగా రేషన్, నగదు అందుతుండటంతో ప్రజలు పనిచేయడానికి ఇష్టపడటం లేదని వ్యాఖ్యానించింది. ఉచితాలతో పని చేయకుండా ఆహారం, డబ్బు సంపాదిస్తున్నారని పేర్కొంది. ఎన్నికల్లో ఉచిత పథకాలను ప్రకటించే విధానం మంచిది కాదని అభిప్రాయపడింది. ఉచిత పథకాలతో లబ్ధిదారులను పరాన్నజీవులుగా మారుస్తున్నామని జస్టిస్ బిఆర్ గవాయ్ మండిపడ్డారు. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలన్న పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ మేరకు స్పందించింది. ఈ అంశంపై విచారణను ఆరు వారాల పాటు వాయిదా వేసింది.

జనవరిలోనూ సుప్రీంకోర్టు ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. ఎన్నికలు రాగానే లాడ్లీ బెహెన్‌తో పాటు పలు పథకాలను ప్రకటించి.. సొమ్ములను పంచిపెడతారని మండిపడింది. ఢిల్లీలో ఇప్పుడు ఓ పార్టీ రూ.2,500 ఇస్తామంటే.. ఇంకో పార్టీ తాము దీనికి రెట్టింపు ఇస్తామని హామీ ఇస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉచితాలకు డబ్బులు ఉంటాయని, కోర్టుల్లో పనిచేసే ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి మాత్రం ఉండవని తూర్పారబట్టింది. గతంలో సీనియర్ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సమయంలో ఉచితాలు అంటే ఏమిటి? అని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. దీనిని తాము అడ్డుకోలేమని తేల్చిచెప్పింది. అంతేకాదు, సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ, తాగునీరు వంటివి సౌకర్యాలు ఉచితాలుగా పరిగణించవచ్చా? ప్రజల హక్కా..? అని ప్రశ్నించింది

అయితే, ఉచితాలపై అసహనం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు.. 2013లో సుబ్రమణ్యం బాలాజీ కేసులో మాత్రం భిన్నమైన వ్యాఖ్యలు చేసింది. 'అర్హులైన వ్యక్తులకు కలర్ టీవీలు, ల్యాప్‌టాప్‌లు మొదలైన వాటి రూపంలో పెద్ద మొత్తంలో పంపిణీ చేయడం అనేది నేరుగా రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు సంబంధించింది.. ఇందులో జోక్యం చేసుకోలేము' అని కోర్టు స్పష్టం చేసింది. కాగా, ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలూ పోటాపోటీగా ఉచితాలను ప్రకటించాయి. దీనిని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. రాజకీయ పార్టీలు ప్రకటించే ఉచిత తాయిలాలు.. నగదు ఆధారిత పథకాలపై అత్యవసర విచారణ చేపట్టాలని కోరారు. దీనిని పరిశీలించిన హైకోర్టు. అత్యవసరంగా విచారించేందుకు నిరాకరించింది




# పబ్లిసిటీ గురించి అసలు పట్టించుకోను: వెంకటేశ్



రజనీకాంత్‌తో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు స్టార్ హీరో వెంకటేశ్. ఓ తమిళ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన ఆధ్యాత్మిక ప్రయాణం గురించి చెప్పారు. అలాగే తాను ఇండస్ట్రీకి వచ్చినప్పుడు రజనీకాంత్ ఓ సలహా ఇచ్చారని అప్పటినుంచి ఇప్పటివరకూ ఆ సలహానే పాటిస్తున్నానన్నారు.

"రజనీకాంత్‌కు, నాకు ఇద్దరికీ ఆధ్యాత్మిక భావాలు ఎక్కువ. ఆయన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. మా నాన్నతో కలిసి ఆయన వర్క్ చేశారు. నేను ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఒక మాట చెప్పారు. సినిమా రిలీజ్ సమయంలో బ్యానర్లు కట్టారా? పోస్టర్‌లలో మన ముఖం బాగా కనిపిస్తుందా? మ్యాగజైన్ ఫ్రంట్ పేజ్‌లో మన ఫొటో వేశారా? ఇలాంటి వాటి గురించి ఆలోచించొద్దన్నారు. మన పని మనం చేసుకుంటూ వెళ్లాలని సూచించారు. అప్పటినుంచి ఇప్పటివరకూ అదే సలహాను పాటిస్తున్నాను. పబ్లిసిటీ గురించి పట్టించుకోను. దేని గురించి ఎక్కువగా ఆలోచించను" అని వెంకటేశ్ చెప్పారు. ఇక ఇదే ఇంటర్వ్యూలో వెంకటేశ్ తనకు అరుణాచలం అంటే ఎంతో ఇష్టమని తెలిపారు. రమణ మహర్షిని ఆరాధిస్తానని తెలిపారు. చిన్నప్పటినుంచి ఆధ్యాత్మిక భావాలు ఎక్కువేనని చెప్పారు. దేవుడంటే భయం ఎక్కువని.. భగవంతుడికి సంబంధించిన ఎన్నో పుస్తకాలు చదివినట్లు తెలిపారు. 'ఘర్షణ' సమయంలో తాను ప్రయాణిస్తున్న పడవ మునిగిపోయిందని దేవుడి దయతోనే ఎలాంటి ప్రమాదం జరగకుండా బయటపడినట్లు చెప్పారు.

# నటిగా కంటే నిర్మాతగానే ఎక్కువ నేర్చుకున్నా

నటిగా వైవిధ్యమైన పాత్రలతో అలరించిన సమంత నిర్మాతగానూ తొలి అడుగు వేసేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై నిర్మించిన తొలి సినిమా 'శుభం' మే 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. నటిగా కంటే నిర్మాతగానే ఎక్కువ విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు. రిస్క్ తీసుకుంటేనే జీవితంలో ముందుకు సాగుతామన్నారు. "రిస్క్ తీసుకోకుండా అభివృద్ధిని ఆశించలేం. నాకు సవాళ్లను ఎదుర్కోవడం ఇష్టం. ఎన్నోసార్లు రిస్క్ తీసుకున్నాను. 15 సంవత్సరాల నా కెరీర్‌లో కథల గురించి తెలుసుకున్నాను. ఆ అనుభవంతోనే నిర్మాతగా మారాను. నాకు మంచి టీమ్ దొరికింది. సినిమాలో భాగమైనప్పుడు నటిగా కంటే నిర్మాతగా ఎక్కువ బాధ్యతలు ఉంటాయని అర్థమైంది. ఎన్నో విషయాలను పరిశీలించాలి. నేను ఈ సినిమా షూటింగ్ సమయంలో ప్రొడ్యూసర్‌గా ఎన్నో విషయాల గురించి సమగ్రంగా తెలుసుకున్నాను. ఇంకా తెలుసుకోవాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయని భావిస్తున్నాను. ఒకే రకమైన చిత్రాలకు పరిమితం కావాలని నేను అనుకోవడం లేదు. ఎన్నో కథలు వినడానికి సిద్ధంగా ఉన్నాను. ఒక మహిళగా నాకు ఎలాంటి చిత్రాలు నచ్చుతాయో అలాంటి వాటిని నిర్మించాలని భావిస్తున్నా. రొటీన్‌కు భిన్నమైన కథలను రూపొందిస్తాను" అని తెలిపారు. 'శుభం' సినిమా కచ్చితంగా ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకుంటుందని నమ్మకం ఉందన్నారు.





# రజనీకాంత్ 'జైలర్2'లో బాలకృష్ణ?

రజనీకాంత్, బాలకృష్ణ కలిసి తెరపై సందడి చేయబోతున్నారా? అంటే కోలీవుడ్ వర్గాలు అవుననే అంటున్నాయి. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'జైలర్2'. ఇటీవల ఈ మూవీ షూటింగ్ ప్రారంభమైంది. ఇందులో ఓ కీలక పాత్ర కోసం నందమూరి బాలకృష్ణను చిత్ర బృందం సంప్రదించిందట. అందుకు ఆయన సుముఖత వ్యక్తం చేసినట్లు తమిళ చిత్ర వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, దీనిపై చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు.

రజనీ-నెల్సన్ కాంబినేషన్‌లో వచ్చిన యాక్షన్ కామెడీ ఫిల్మ్ 'జైలర్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. నెల్సన్ టేకింగ్, ఎలివేషన్స్‌కు తోడు రజనీకాంత్ స్టైలిష్ నటన సినిమాకు అదనపు బలాన్ని ఇచ్చింది. ఆ మూవీ కొనసాగింపుగా 'జైలర్2' రూపొందుతోంది. తొలి భాగంలో శివరాజ్‌కుమార్, మోహన్‌లాల్ వంటి నటీనటులు సినిమాను మలుపుతిప్పే అతిథి పాత్రల్లో మెరిశారు. ఇప్పుడు అలాంటి పాత్రనే బాలకృష్ణ పోషించబోతున్నారని టాక్.

# శర్వానంద్.. కొత్త సినిమా టైటిల్ 'భోగి'



శర్వానంద్ హీరోగా సంపత్ నంది దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రానికి 'భోగి' అనే టైటిల్‌ను ఫిక్స్ చేసినట్లు తెలుపుతూ ఓ వీడియోను పంచుకుంది. దీన్ని షేర్ చేసిన సంపత్ నంది.. "ప్రతి రక్తపు చుక్కకు ఒక కారణం ఉంటుంది. ప్రతి పండగకు ఓ ప్రయోజనం ఉంటుంది" అని పేర్కొన్నారు. ఈ చిత్రంలో శర్వానంద్ సరసన అనుపమ పరమేశ్వరన్ నటించనున్నారు. దీని షూటింగ్ కూడా ప్రారంభమైదని మూవీ టీమ్ వెల్లడించింది.

# అజిత్‌కు గాయం.. ఆస్పత్రిలో చేరిక



ప్రముఖ నటుడు అజిత్ చెన్నైలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కాలికి స్వల్ప గాయమైందని, ప్రమాదమేమీ లేదని వైద్యులు వెల్లడించినట్టు నటుడి టీమ్ జాతీయ మీడియాకు తెలిపింది. సాయంత్రం డిశ్చార్జ్ అయ్యే అవకాశాలున్నాయని పేర్కొంది. అజిత్ ఆరోగ్యంపై ఆందోళన వద్దని అభిమానులకు సూచించింది. పద్మభూషణ్ అవార్డు స్వీకరణ అనంతరం అజిత్ కుటుంబం దిల్లీ నుంచి చెన్నై ఎయిర్‌పోర్టుకు మంగళవారం రాత్రి చేరుకుంది. ఆ సమయంలోనే భారీ సంఖ్యలో అభిమానులు నటుడివైపు దూసుకురావడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈ ఘటనలోనే అజిత్ కాలికి స్వల్ప గాయమైనట్టు టీమ్ వివరించింది.

# లైక్స్ కోసం ఏదైనా రాసేస్తారు..

## మౌనీరాయ్

ఇటీవల తన కొత్త సినిమా ప్రచారంలో భాగంగా జరిగిన ఈవెంట్‌లో నటి మౌనీరాయ్ న్యూలుక్‌లో కనిపించారు. ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆమె అందం కోసం శస్త్రచికిత్స చేయించుకున్నారని ప్రచారం జరిగింది. ఈ లుక్‌లో కొన్ని ఏఐ వీడియోలను కూడా క్రియేట్ చేసి షేర్ చేశారు. తాజాగా దీనిపై మౌనీరాయ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇలాంటివి ప్రచారం చేసేవారిని చూస్తే జాలి వేస్తుందన్నారు.

"నా లుక్‌పై వచ్చిన ఎన్నో ఏఐ వీడియోలు చూశాను. అవి భయంకరంగా ఉన్నాయి. నా ముఖాన్ని వేరొకరి శరీరానికి అతికించారు. ఆ వీడియోలు చూడడానికి కూడా చాలా అసహ్యంగా ఉన్నాయి. ఇలాంటివి క్రియేట్ చేయడం వల్ల వారికి ఎలాంటి ఆనందం వస్తుందో నాకు ఇప్పటికీ అర్థం కాదు. వారి లక్ష్యం ఏమిటనేది తెలియదు.

ఇలాంటివారు ఎవరిలోనూ మంచిని చూడలేరు. నేను సోషల్ మీడియాను ఉపయోగించడం ప్రారంభించిన తొలినాళ్లలో నెగెటివ్ కామెంట్స్ చేసేవారి ప్రొఫైల్ ఓపెన్ చేసి వారి గురించి తెలుసుకొని బ్లాక్ చేసేదాన్ని. ఇప్పుడు ఇలాంటి వారిని చూస్తే జాలి వేస్తోంది. వారికి సరైన బుద్ధిని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తాను. వారి లైక్‌ల కోసం సెలబ్రిటీలపై చెత్త సమాచారమంతా రాస్తారు" అని అసహనం వ్యక్తం చేశారు.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,